


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 17-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 155 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పాలకులు చేసిన తప్పులకు

# ప్రజలకా శిక్ష!?

- వాస్తవాలను ఎవరూ చెప్పడం లేదు
- రాజకీయ లబ్ధికోసమే పోరాటం చేస్తున్నారు
- పద్ధతీ, పాడూ లేకుండా విభజించారు
- వేర్పాటు వాదానికి ఇది బలమైన కారణమౌతుంది
- ఏపీలో కేంద్రమే చిచ్చు పెట్టింది
- సరైన నిర్ణయం తీసుకోకపోతే ప్రజల్లో తిరుగుబాటు తప్పదు
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్



హైదరాబాద్: తాను పార్టీ పెట్టడానికి ప్రధాన కారణం రాష్ట్ర విభజనలో జరిగిన అన్యాయమేనని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. శుక్రవారం నిర్వహించిన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడకు వచ్చిన వారి ఉన్నంత జ్ఞానం, సబ్జెక్ట్ గానీ నాకు లేవు. కానీ, చలించే హృదయం ఉంది. తప్పు జరుగుతున్నప్పుడు దాని మూలంలోకి వెళ్లలేను కానీ, దాన్ని ఎందుకు సరిచేయరని అడగాలని ఉంటుంది. అందరూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతున్నారు కానీ, వాస్తవాలను సరిగా చెప్పలేం. మోదీ ప్రధాని అభ్యర్థిగా ఉన్నప్పుడు గాంధీనగర్‌లో ఆయనను కలిశా. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దేశం నాకు భద్రత కల్పిస్తుందనే నమ్మకంతో ప్రజలు బతుకుతారు. అలాంటిది రాష్ట్ర విభజన చేసినప్పుడు ఓ పద్ధతి, పాడూ లేకుండా మరో రాష్ట్ర ప్రజలను వెళ్లిపోండి అన్నారు. ఇక్కడ ప్రజల ప్రమేయం అస్సల్లేదు.

పాలకులు చేసిన తప్పులకు ప్రజల్ని శిక్షించారు. దీని పర్యవసానాలు కింది స్థాయిలో చాలా దారుణంగా ఉంటాయి. నాకు ఎనిమిది ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. నాకు తెలిసిన ఓ కుటుంబం 50ఏళ్ల కిందటే ఇక్కడికి వచ్చింది. వారు అందులో పనిచేస్తున్నారు. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోయాడు. ఆ మృతదేహాన్ని ఖననం చేయడానికి తీసుకెళ్తే నువ్వు ఆంధ్రా వాడివి. ఇక్కడ పూడ్చడానికి వీల్లేదు అని అన్నారు. వాళ్లకు ఏం చేయాలో తోచలేదు. నాకు తెలిసిన స్నేహితుల ద్వారా వాళ్లకు చెప్పించి అంత్యక్రియలు చేయించాను. ఇలాంటి సమస్య ప్రతీ బస్తీలో ఉంటుంది. పాలకులు చేసిన తప్పులకు పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాజకీయంగా ప్రభావం చూపేవాళ్లు బాగానే ఉన్నారు. కానీ, రోజూ పనిచేసుకుని బతికే వారు మాత్రం చాలా కష్టాలు అనుభవిస్తున్నారు. అలాంటి వాళ్లను దగ్గరుండి చూశా.

రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తూర్పు ఆంధ్రా నుంచి వచ్చిన చాలా మంది ఉపాధ్యాయులు ఇక్కడ ఉండిపోయారు. ఏరా రాష్ట్రం వచ్చినా మీ రాష్ట్రానికి పోలేదా? అని ఎవరైనా అంటారేమోనని భయపడుతుంటామని నాతో చెప్పారు. అటు ఊరూ పోలేక, ఇక్కడా ఉండలేక రెంటికి చెడ్డ తరువాయి 2లో

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

- జీజీహెచ్‌లో మంత్రి కామినేని తనిఖీలు
- చీకట్లో ఆపరేషన్‌పై వివరాల సేకరణ
- జనరేటర్ లోపమే కారణం
- ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజునాయుడు



గుంటూరు: ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ శుక్రవారం గుంటూరు సర్వజనాసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

గురువారం ఓ రోగికి ప్లాస్టిక్ సర్జరీ చేస్తుండగా కరెంట్ పోవడంతో వైద్యులు సెల్‌ఫోన్ వెలుతురులోనే ఆపరేషన్ నిర్వహించారు.



దీనికి సంబంధించిన వీడియో బయటకు రావడంతో ఆస్పత్రిపై సర్వత్రా విమర్శలు వచ్చాయి.

దీంతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దీనిపై దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్ నిర్వహించిన థియేటర్‌ను పరిశీలించి ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజునాయుడు నుంచి వివరాలు సేకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..

ఆపరేషన్ థియేటర్‌లో లైట్లన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయని, కరెంట్ పోయిన తరువాయి 2లో

# ఎన్నికల అభ్యర్థులు ఆదాయవనరులను చెప్పాలి

### స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



దిల్లీ: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఆదాయ వనరుల వివరాలను తప్పనిసరిగా వెల్లడించాలని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. నామినేషన్ వేసే సమయంలోనే అభ్యర్థులు తమ వ్యక్తిగత, వారి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడే పిల్లలకు ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందో బహిర్గతం చేయాలని వెల్లడించింది. ఈ మేరకు లోక్ ప్రహరి అనే ఎన్జీవో వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విధంగా తీర్పు వెలువరిచింది. అభ్యర్థులు తరువాయి 2లో

# చిత్తూరు జిల్లాలో తీవ్ర విషాదం

- భూగర్భ డ్రైనేజీలో ఏడుగురు కార్మికుల మృతి
- మొరం గ్రామంలో విషాదఛాయలు









పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని మొరం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీవెంకటేశ్వర హెచరీస్‌లో భూగర్భ వ్యర్థాలను శుభ్రం చేస్తుండగా ఏడుగురు కార్మికులు వూపిరాడక మృతి చెందారు.

శుక్రవారం ఉదయం హేచరీస్ యాజమాన్యం ఆదేశాలతో కార్మికులు వ్యర్థాలను శుభ్రం చేసేందుకు డ్రైనేజీలోకి దిగారు. అందులోకి వచ్చే వ్యర్థాల్లో రసాయనాల కలవడంతో మొదట దిగిన నలుగురు కార్మికులు అందులోనే స్పృహ కోల్పోయారు. వాళ్లను పైకి తరువాయి 2లో

# భాష అడ్డంకి.. మాట్లాడలేకపోతున్నా

### తమిళం సొగసైనది, ప్రాచీనమైనది .. మోదీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన పరీక్షా పై చర్చ కార్యక్రమంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. భాష అడ్డంకిగా మారడం వల్ల తాను అన్ని భాషల విద్యార్థినీ, విద్యార్థులతోనూ మాట్లాడలేక పోతున్నట్లు చెప్పారు. అందుకు తనను క్షమించాలని కోరారు. భాషలు మాట్లాడటం నేర్చుకోవలసిన అవసరం ఉందన్నారు. ఉదాహరణకు తమిళమని చెప్పారు. తమిళం చాలా ప్రాచీన భాష అని, సంస్కృతం కన్నా అతి ప్రాచీనమైనదని తెలిపారు. ఈ విషయం చాలా మందికి తెలియదన్నారు. అంతేకాకుండా తమిళం చాలా సొగసైన భాష అని ప్రశంసించారు.

### రైల్వేజోన్‌పై

# త్వరలోనే నిర్ణయం

- మరో 18 పేజీల నోట్ విడుదల
- పవన్ జేఏసీపై నమ్మకం లేదు
- విశాఖ ఎంపీ హరిబాబు ఉద్ఘాటన



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందని ఏపీ భాజపా అధ్యక్షుడు, విశాఖ ఎంపీ హరిబాబు ఉద్ఘాటించారు. ఏపీకి కేంద్ర సాయంపై మరో 18 పేజీల నోట్ శుక్రవారం దిల్లీలో విడుదల చేశారు. పవన్‌కల్యాణ్ ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీపై తమకు నమ్మకం లేదన్నారు. రాష్ట్రంలో సంస్థల ఏర్పాటుకు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా కేంద్రం వాటిని ఏర్పాటు చేస్తూ వస్తోందని హరిబాబు తెలిపారు. సాధ్యంకాని వాటి విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు. రైల్వేజోన్‌పై త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్న ఆయన.. ఏపీలో తెదేపా, వైకాపా ఎంపీల రాజీనామా అంశాన్ని అధిష్ఠానమే చూసుకుంటుందన్నారు.

#### సరైన సమయంలో సరైన నిర్ణయం


అన్ని పరిస్థితులు ఎదుర్కోవడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయాల్సిందంతా తరువాయి 2లో

### కావేరీ జల వివాదంపై

# సుప్రీంకోర్టు తీర్పు

### తమిళనాడుకు 177.25 టీఎంసీల నీరు

### దశాబ్దాల వివాదానికి తెర



దిల్లీ: దశాబ్దాల పాటు సాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంలో కర్ణాటకకు అనుకూలంగా తీర్పు వచ్చింది. తమిళనాడుకు 177.25 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం కీలక తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో కర్ణాటకకు అదనంగా 14.75 టీఎంసీల నీరు మిగలనుంది.

కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదాలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దీంతో ఈ వివాదాలను పరిష్కరించేందుకు కేంద్రం కావేరీ జల వివాద పరిష్కార ట్రైబ్యునల్ (సీడబ్ల్యూడీటీ)ని ఏర్పాటు చేసింది. ఈ ట్రైబ్యునల్ 2007లో తీర్పు చెప్పింది. కావేరీ జలాలను 740 టీఎంసీలుగా లెక్కించి.. తమిళనాడుకు 419 టీఎంసీలు, కర్ణాటకకు 270 టీఎంసీలు, కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి 7 టీఎంసీలు కేటాయించింది. తరువాయి 2లో



# విమర్శలు కాదు.. నిరూపించండి

**జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు ఛాలెంజ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేశంపార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, తదితరులు

విజయనగరం : రాజకీయ లబ్ధికోసమే వైకాపా నాయకులు చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. అవినీతి ఆరోపణలు చేస్తున్న నాయకులు వాటిని నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. శుక్రవారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోం దన్నారు. రాష్ట్ర ప్రజలపై సవితితల్లి ప్రేమ కనబరుస్తూ వైకాపా నాయకులు మొసలి కన్నీరు కారుస్తు న్నారన్నారు. నీతి, నిజాతీలకు మారుపేరైన కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుపై వైకాపా నాయకులు అవాస్తవ ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. వైకాపా నాయకుడు చిన్నశ్రీను వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. సూర్యుడు పడమట ఉదయిస్తాడని తెలియ జేయడం ఎంత అవాస్తవమో, అశోక్‌గజపతిరాజు అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలలో అంతే వాస్తవం ఉంటుందన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన చిన్నశ్రీను నీతివాఖ్యాలు వల్లించడం దురదృష్టకరమన్నారు. పచ్చకామెర్ల రోగి కళ్లకు లోకమంతా పచ్చగానే కనపడుతుందని ఎద్దేవా చేశారు. ఇలాంటివారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్ర విభజనకు మూలకారణమైన తల్లి, పిల్ల కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వైకాపా నాయకులు కొత్తనాటకాలకు తెరతీస్తున్నారని, వీటిని ధీటుగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు, అశోక్ గజపతిరాజు ముడుపులు స్వీకరించి భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి ఎయిర్‌పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియాని తప్పించి ప్రైవేటు సంస్థలకు అప్పగించారన్నది నిరాధారమైన ఆరోపణ అన్నారు. మజ్జి శ్రీనివాసరావు విమర్శలలో వాస్తవం లేదని, అశోక్ గజపతిరాజు నీతికి నిజాయితీకి మారుపేరని వ్యాఖ్యానించారు. మచ్చలేని ఆయన రాజకీయ జీవితానికి ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తించి ఆనాటి కాంగ్రెస్ స్పీకర్ శ్రీపాద రావు గౌరవించారన్నారు. పార్లమెంట్‌లో ప్రధానమంత్రి మోడీ అశోక్ గజపతిరాజు సేవలను ప్రశంసించారన్నారు. ఆయనని విమర్శించే స్థాయి అవినీతి పరుడైన చిన్నశ్రీనుకు లేదన్నారు. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టులో ముడుపులు తీసుకుని గాలి గొట్టాలు వేసినది వారు కాదా అని ప్రశ్నించారు. అవగాహన లేక వైకాపా నాయకులు ఇలా మాట్లాడు తున్నారన్నారు. భోగాపురం విమనాశ్రయం ఒక బృహత్ ప్రణాళిక అయినటువంటి ఇంటిగ్రేటెడ్ విమానాశ్రయంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్ ఓవర్ ఆయిలింగ్), కార్గో, ఎయిరో స్పేస్ పరిశ్రమలతో భోగాపురం విమానాశ్రయం నిర్మించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాంటి విమానాశ్రయ నిర్మాణానికి ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా వద్ద సరిపడ వనరులు వుండవని కనుకనే దీని నిర్మాణానికై ప్రైవేటు సంస్థలను ఆశ్రయించక తప్పదన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధి, రానున్న భవిష్యత్తు అవసరాలను, ప్రజా సంక్షేమం దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఒక దృఢ సంకల్పమని పేర్కొన్నారు. విమానాల మెయింటెనెన్స్ కొరకు ప్రతీ ఏటా సుమారు రూ.5వేల కోట్లు శ్రీలంక, సింగపూర్‌లలో ఖర్చు పెడుతున్నామని, భోగాపురం విమానాశ్రయంలో ఎంఆర్ఓ అవకాశం కల్పిస్తే 5వేల కోట్లు మిగలటమే కాక, విదేశి విమానాలు మెయింటెనెన్స్‌కై విదేశి రాబడులు వచ్చే అవకాశం ఉందన్నారు.

ఉపాధి అవకాశలు వస్తాయని, సంకుచిత ఆలోచనతో రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం పరచవచద్దని వైకాపా నాయకులకు హితవుపలికారు. చేతనైతే చేయి కలిపి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడితే ప్రజలు హర్షిస్తారని అన్నారు. ఈ సమావేశంలో గ్రంధా లయ సంస్థ చైర్మన్ బొద్దల నర్సింగరావు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు నర్సింగ రావు, పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలి



అచ్యుతాపురం: డిగ్రీ విద్యతో పాటు విద్యార్దులు సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలని కైట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కైట్స్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో విద్యార్దులకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్దులకు అవసరమైన నైపుణ్యంపై సంస్థ ప్రతినిధి జలేలా అబుల్లా కమ్యునికేషన్ స్కిల్స్, అర్తమేటిక్, రీజనింగ్ మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు 2 రోజుల పాటు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.బి.సాయి శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

## సేవ చేయాలనే ఆలోచన గొప్పది



అచ్యుతాపురం: సేవచేయాలనే ఆలచనతో విద్యార్దులకు సహాయం చేయడం చాలా గొప్ప విషయమని ఇంటిగ్రేటడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు అలాగే జాతీయ అవార్డు గ్రహీత పి.ఎస్.టి.పట్నాయక్ అన్నారు. శుక్రవారం బయ్యవరంలో ఉన్న క్రెబ్స్ బయో కెమికల్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటడ్ మేనేజింగ్ డైరెక్టర్ అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కంపెనీ ప్రతినిధులు దివ్యాంగ పాఠశాల విద్యార్దులకు 50 బకెట్లు, 50 మగ్గులు పట్నాయక్‌కి అందజేసారు. అలాగే పాఠశాలలో దివ్యాంగ ఉపాద్యాయులలో ఇద్దరికి నెలకి గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు కంపెనీ జనరల్ మేనేజర్ తెలియజేసారని పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా క్రెబ్స్ బయో కెమికల్స్ & ఇండస్ట్రీస్ యాజమాన్యానికి పి.ఎస్.టి.పట్నాయక్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అడిషనల్ జనరల్ మేనేజర్ శశికాంత్, హెచ్‌ఆర్ సీనియర్ మేనేజర్ పి.అప్పలనాయుడు, పాఠశాల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ లేండ్ గ్లోబల్ క్యాంపస్ డ్రైవ్‌కి 156 మంది ఎంపిక

భీమునిపట్నం : తగరపువలసలో వున్న అవంతి ఇంజినీరింగ్ నందు జరిగిన సదర్ లేండ్ గ్లోబల్ సంస్థ వారు నిర్వహించిన ప్రాంగాణ ఎంపికకు 156 మంది కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి టెక్నికల్ ఇంటర్వ్యూలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు త్వరలో నిర్వహిస్తారని. కళాశాల ప్లేస్ మెంట్ అధికారి టి.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమమును ప్రిన్సిపాల్ టి.కృష్ణయ్య పర్యవేక్షించారు. ఎంపికైన విద్యార్థులను తదుపరి ఇంటర్వ్యూలకు బాగా ప్రిపరేషన్ అవ్వాలని కళాశాల జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణ కుమార్ లు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎ .చంద్రశేఖర్, ఎస్.వి.రాఘవరావులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పేరును ఉక్కు గుర్తింపు కార్డులలో ముద్రించాలి



గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఇచ్చే గుర్తింపు కార్డులలో స్టీల్‌ప్లాంట్ పేరును ముద్రించకపోవడం దారుణమని ఉక్కు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఉక్కు ఐ.డి కార్డులపై స్టీల్ ప్లాంట్ పేరు లేకపోవడాన్ని నిరసిస్తూ కాంగ్రేస్ ఆఫ్ విశాఖ స్టీల్ వర్కర్స్ (సి.వి.యస్.డబ్యూ) ప్రధాన కార్యదర్శి పట్టారామఅప్పారావు, గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆద్వర్యంలో విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ను కలిసి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్బంగా పట్టారామ అప్పారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు అనే నినాదంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారం గత 35ఏళ్ళుగా ఉద్యోగులకు ఇచ్చిన గుర్తింపు కార్డులలో విశాఖ స్టీల్ ప్లాంట్ పేరు ఉందని, ప్రస్తుతం కొత్తగా ఇచ్చే గుర్తింపు కార్డులలో ఆర్.ఐ.ఎన్.ఎల్ పేరును ముద్రించడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,పోరాటాల ఫలితంగా ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యిందని, ఉక్కు యాజమాన్యం ఇటువంటి చర్యలు తీసుకోవడంవలన ఉక్కు ప్రతిష్ఠ మంటగలిసిపోతుందని ఆవేదనను వ్యక్తం చేసారు. గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ తక్షణమే ఉక్కు యాజమాన్యం స్పందించి నూతన గుర్తింపు కార్డులపై విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ పేరును ముద్రించాలని, ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో కార్మిక సంఘాల నాయకులు బలిరెడ్డి సత్యన్నారాయణ, మహాలక్ష్మినాయుడు, పోలీస్‌నాయుడు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా అందజేత



పరవాడ: పరవాడ మండలము వెన్నెల పాలెం గ్రామంలో మాసవరపు లక్ష్మి శుక్రవారము మృతి చెందారు. వారి భర్త మాసవరపు తాత బాబుs ప్రభుత్వ ఎన్టీఆర్ చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయం రూ.5 వేలు అదే రోజున ఎం.ఎ టిసి పైలసన్యాశిరావు చేతులు మీదగా అంద జేసారు. మిగతా రూ. లక్షతోంభై ఐదువేలు కార్యము రోజుకి అందేలా కృషిచేస్తామని అన్నారు. అనంతరము అయన మాట్లాడుతూ చంద్రన్న బీమా -పేద ప్రజల పాలిట దీమా అని అన్నారు. కావున ప్రజలందరు చంద్రన్న బీమా పథకంలో చేరాలన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వాసిరెడ్డి ఈశ్వరావు, విఒఎ మణి, నాయకులు, భీమామిత్ర యేసురత్నం తథితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి ముల మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు. అనంతరం సుగంధ ద్రవ్యాలను ఆలయ ఈవో మారెడ్డి.జితేంద్ర హోమ గుండంలో వేసారు. పూజా కార్యక్రమాలను ప్రదాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యయక్రమం అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

మొదటి పేజీ తరువాయి

## కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు

అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు వేర్వేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీంతో విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం నేడు తీర్పు వెలువరిచింది. 2007 ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం.. తమిళనాడుకు ఇప్పటికే 227 టీఎంసీల నీటిని విడుదల చేయగా.. ఇంకా 192 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. అయితే మిగతా 192 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటకకు ఆదేశాలున్నాయి. ఈ తీర్పుపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం తాజాగా తమిళనాడుకు రావాల్సిన వాటాను తగ్గించింది. శుక్రవారం వెలువరించిన తీర్పులో తమిళనాడుకు 177.25 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేయాలని కర్ణాటకను ఆదేశించింది. దీంతో కర్ణాటకకు అదనంగా 14.75 టీఎంసీల నీరు మిగలనుంది. అయితే కేరళ, పుదుచ్చేరి కేటాయింపుల్లో ఎలాంటి మార్పు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కావేరీ జలాలపై ఏ రాష్ట్రానికి పూర్తి హక్కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ట్రైబ్యునల్‌ను కాదని ఏ రాష్ట్రం నిర్ణయాలు తీసుకోరాదని సూచించింది. భూగర్భజలాలు, బెంగళూరులో నీటి కొరత నేపథ్యంలోనే కర్ణాటక వాటాను పెంచినట్లు న్యాయస్థానం వెల్లడించింది. అయితే కావేరీ బేసిన్‌లో ఉన్న 20 టీఎంసీల భూగర్భ జలాల నుంచి 10 టీఎంసీల భూగర్భ జలాలను తమిళనాడు తీసుకోవచ్చని పేర్కొంది. బెంగళూరులో నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేకంగా ఆ నగరానికి 4.2 టీఎంసీల నీటిని కేటాయించింది. ఈ తీర్పు రానున్న 15ఏళ్ల వరకు అమల్లో ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది.

తీర్పు నేపథ్యంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. బెంగళూరు వ్యాప్తంగా 15వేల పోలీసు సిబ్బందిని విధుల్లో ఉంచినట్లు నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. వీరితో పాటు కర్ణాటక స్టేట్ రిజర్వ్ పోలీస్, ఇతర బలగాలను కూడా మోహరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అల్లర్లు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత చర్యలు చేపట్టామన్నారు. ఇక మైసూరు నుంచి హోసూర్ సరిహద్దు వరకు 5వేల మంది రిజర్వ్ పోలీసు బలగాలను రంగంలోకి దించారు. అయితే ఎలాంటి ఆంక్షలు లేనప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా తమిళనాడు-కర్ణాటక మధ్య బస్సు సర్వీసులను నిలిపివేశారు.

## చిత్తూరు జిల్లాలో తీవ్ర విషాదం

లాగేందుకు ప్రయత్నించిన మరో ముగ్గురు కార్మికులు కూడా అపస్మారక స్థితికి చేరుకున్నారు విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన అక్కడకు చేరుకుని మురుగు కాలువ పైకప్పును పెళ్లగించి వారిని వెలికితీశారు. వీరిని చికిత్స కోసం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా నలుగురు మార్గమధ్యలోనే మృతి చెందారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మరో కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో మొరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

సమయంలో జనరేటర్ వేయగా సాంకేతిక లోపంతో విద్యుత్ సరఫరా కాలేదని తెలిపారు. ఈ ఘటనపై డీఎంఈ సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకంటామని స్పష్టం చేశారు.

## ఎన్నికల అభ్యర్థులు ఆదాయవనరులను చెప్పాలి

తమ ఆస్తుల వివరాలను స్పష్టంగా చెప్పాలంటూ లోక్‌ప్రహరి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో తమ ఆస్తుల వివరాలతో ఉన్న అఫిడవిట్‌ను దాఖలు చేస్తారు. ఇందులో వ్యక్తిగత, భాగస్వాములు, పిల్లలు ఇతర కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలను పొందుపరుస్తారు. అయితే ఆ ఆదాయమంతా వారికి ఎక్కడి నుంచి వస్తుందనే విషయాన్ని మాత్రం అభ్యర్థులు వెల్లడించరని లోక్ ప్రహరి పిటిషన్‌లో పేర్కొంది. ఆ ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందో కూడా చెప్పేవిధంగా నామినేషన్‌లో కాలమ్‌ను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరింది.

ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. రాజకీయ నాయకుల ఆస్తులు అమాంతం పెరిగినా.. ఎలా పెరిగాయి అనే విషయంపై కేంద్రం ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని చురకలంటించింది. అభ్యర్థులు తమ ఆదాయ వనరులను చెప్పాల్సిందేనని స్పష్టం చేస్తూ నేడు తీర్పు వెల్లడించింది.

## పాలకులు చేసిన తప్పులకు ప్రజలకా శిక్ష!?

రేవడిలా అయింది మా పరిస్థితి అంటూ బాధపడేవారు. కోపాలు ఎలా వస్తాయంటే.. నాకు న్యాయం జరగనప్పుడు దేశంలో నేను ద్వితీయ శ్రేణి పౌరుడినా? అన్న సందేహం కలుగుతుంది. నేను నటుడినే కానీ, జనాలతో ఎక్కువ కలుస్తా. ఆక్వా ఫుడ్ పార్క్ సమస్య వచ్చినప్పుడు అక్కడి యువత నాతో మాట్లాడారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మా మాట వినడం లేదు. ఎవరికి చెప్పినా వాళ్లూ పట్టించుకోవడం లేదు. ఏదో ఒకసారి వినేసి వెళ్లిపోతారు. మేము అతివాదం వైపు వెళ్లాలని ఉంది అని నాతోనే అన్నారు. అలాంటిది.. బాధ్యతతో వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను వెనక్కి తీసుకుంటే వచ్చే పరిణామాలు దేశ సమగ్రతకు భంగం కలిగించేలా ఉంటాయి. ప్రస్తుతం ఈ ప్రభావం మనకు తెలియదు.

తాము వెనుకబాటుకు గురయ్యామంటూ 30ఏళ్ల పాటు చేసిన పోరాటం ఫలితమే తెలంగాణ. మాట ఇచ్చి తప్పించుకుంటే ఆ ప్రభావం నేటి జనరేషన్‌పై పడదేమో కానీ, వచ్చే తరంపై పడుతుంది. అది ఎటు దారితీస్తుందో తెలియదు. దేశ సమగ్రతను భంగం కలిగిస్తుంది. దాని వల్ల అతివాదం, తీవ్రవాదాలు పెరుగుతాయి. ఉత్తరాది, దక్షిణాది పౌరులమంటూ వీడిపోవాల్సి వస్తుంది. వేర్పాటు వాదానికి బలమైన వాతావరణం ఏర్పడుతుంది. ఇదే విషయాన్ని గతంలో భాజపా ప్రధాని అభ్యర్థిగా ఉన్నప్పుడు మోదీకి గాంధీనగర్‌లో చెప్పాను. పార్లమెంటరీ వ్యవస్థలో మాట ఇచ్చి వెనక్కి వెళ్లిపోతే బాగుండదు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేనప్పుడు చట్టాలను నేనెందుకు పాటించాలని ప్రతీ ఒక్కరిలో తిరుగుబాటు ధోరణి వస్తుంది. ప్రాథమిక సమస్యలను పరిష్కరించకపోవడమే వేర్పాటువాద ఉద్యమాలకు ఊపిరిపోస్తుంది అని పవన్ అన్నారు.

**న్యాయం జరగనప్పుడు ప్రభుత్వంపై కోపం వస్తుంది**
**జనసేన అదినేత పవన్‌కల్యాణ్**

ప్రజల ప్రమేయం లేకుండా రాష్ట్రాన్ని విభజించారని, న్యాయం జరగనప్పుడు ప్రభుత్వంపై కోపం వస్తుందని జనసేన అదినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఏ ప్రాంతాన్నైనా దీర్ఘకాలం వెనుకబాటుతనం పీడిస్తే... దేశ సమగ్రతకే ప్రమాదం ఏర్పడుతుందని, దీంతో ప్రజల్లో తిరుగుబాటు తనం వస్తుందని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. ప్రత్యేకహోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పాలని, ప్రజల్లో ఆశలు కల్పించి... కాదంటే అశాంతి రగులుతుందన్నారు. రిజర్వేషన్ల విషయంలో ఉత్తరాంధ్రలో... రెండు జాతుల మధ్య ప్రభుత్వమే చిచ్చుపెట్టిందని పవన్క్‌ల్యాణ్ ఆరోపించారు.

## రైల్వేజోన్‌పై త్వరలోనే నిర్ణయం

చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్లే ఏపీలో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. పదేళ్లలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని చట్టంలో ఉన్నా.. చిత్తశుద్ధితో కేంద్రం మూడేళ్లలో ఏర్పాటు చేసిందని హరిబాబు చెప్పారు. విశాఖకు రైల్వేజోన్‌పై రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చిన ఏడాదికే దూరదర్శన్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఏపీకి ఆరు లక్షల ఇళ్లు మంజూరయ్యాయని హరిబాబు వ్యాఖ్యానించారు.

రూ. లక్షల కోట్ల ప్రతిపాదనలు ఏపీకి మంజూరు

కొన్ని లక్షల కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు అయ్యాయని ఏపీ బీజేపీ అధ్యక్షుడు హరిబాబు అన్నారు. లక్ష కోట్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులు మంజూరయ్యాయని అంటే... కొంతమంది ఆలోచన ఎలా ఉందంటే లక్ష కోట్లు మా రాష్ట్రాని (ఏపీ)కి అందలేదని మాట్లాడుతున్నారని, లక్ష కోట్ల ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి, ఈ ప్రాజెక్టులు అమలయ్యేనాటికి ఇంత మొత్తం డబ్బు ఏపీలో ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తాయని హరిబాబు స్పష్టం చేశారు. అంతేకాదు.. మంజూరు చేసిన ప్రాజెక్టుల వ్యయం మొత్తం రాష్ట్రం ప్రభుత్వం ఖాతాలో జమచేయడం జరగదని ఆయన వివరించారు.

విద్యా సంస్థల విషయంలోకూడా కొంతమంది ఐఐటీ, ఐఎంలకు రూ. 600 కోట్లు ఖర్చు అవుతాయని, అందుకు కేంద్రం 60, 70 కోట్లు ఇచ్చిందని అంటున్నారని, కేంద్ర విద్యా సంస్థలు అన్నీకూడా నిర్మాణం ప్రారంభం అయితే పూర్తవడానికి సుమారు మూడేళ్లు పట్టవచ్చునని, ఈ నిర్మాణ కాల వ్యవధిలో రూ.600 కోట్లు ఖర్చు పెడతారని హరిబాబు వివరణ ఇచ్చారు. ముందు ఇచ్చిన నిధులతో పనులు ప్రారంభం అయితే దశలవారీగా నిధులు విడుదల అవుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఏపీకి ఆరు లక్షల ఇళ్లు మంజూరయ్యాయని హరిబాబు తెలిపారు. విశాఖ రైల్వే జోన్ కేంద్రం పరిశీలనలో ఉందని, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ త్వరలో ఏర్పాటు అవుతాయని ఆయన అన్నారు. రాష్ట్రం వచ్చిన ఏడాదికే దూరదర్శన్ కేంద్రం ఏర్పాటు చేశామని, చత్తీస్‌గఢ్‌లో 2017లో డీడీ కేంద్రం ఏర్పాటైందని హరిబాబు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని హరిబాబు అభిప్రాయపడ్డారు.

# నూకాలమ్మ మహోత్సవం పోస్టర్ విడుదల చేసిన మంత్రి గంటా



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు దానికి సంబంధించిన గోడ పత్రిక ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 15వతేదీ నుంచి18తేదీ వరకూ నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు కు చెప్పారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షుడు వాసుపిల్లి కొండబాబు, కార్యదర్శి గిడుతూరి శ్రీనివాస్, కోశాధికారి పలుకూరి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాడు అప్పలనాయుడు, కో ఆర్డినేటర్ కాసరపు ఎల్లాజీ, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు నేత్ర పరీక్షలు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక చంద్రంపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విశాఖ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన కంటి పరీక్షలలో 160 మంది విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు కంటి సంబంధ వ్యాధులతో ఇబ్బంది ఎదుర్కొంటున్న పలువురు పాఠశాల విద్యార్థులకు ఆసుపత్రిలో చేర్చారు. అలాగే పాఠశాల ఆవరణలో జరిగిన దంత పరీక్షలలో 56 మంది విద్యార్థులకు దంత సమస్యలు గుర్తించి మందులు అందజేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కె.ఎమ్.చిస్టి తెలిపారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగం అధిపతి డాక్టర్ పివివి జయశ్రీ, డాక్టర్ సందీప్ కుమార్, డాక్టర్ బి.సూరిబాబు, కో-ఆర్డినేటర్లు నితీష్ చందు, బి.మోనిక పాల్గొన్నారు.

# గీతం ఐఇటిఇ విద్యార్థి విభాగం 'సాంకేతిక ఉత్సవం'



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అనుబంధంగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం 'ఐ స్క్వేర్ ఆర్' శుక్రవారం తేది: 16-02-2018 న ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.రాజా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో భాగంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ అంశాలతో పాటు సైన్స్, మేనేజ్‌మెంట్, లా, వాణిజ్యం, ఆర్కిటెక్చర్ అంశాలపై పోటీలను, వర్క్‌షాప్‌లను నిర్వహించనున్నట్లు ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై. జయశ్రీ తెలిపారు. కాగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ఫ్యాకల్టీ సలహాదారు కె.కరణకుమారి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు జి.భరత్‌సాయి, కార్యదర్శి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ రికార్డులు, కేంద్రాలు పరిశీలించిన సెంట్రల్ అబ్జర్వర్స్ బృందం

**- క్షేత్ర పర్యటనలో సెంట్రల్ అబ్జర్వర్ అర్చన మిట్టల్ - సి.ఎం.హెచ్ ఛాంబర్‌లో స్వచ్ఛ భారత్ డాక్యుమెంటేషన్ పరిశీలన**
**కమాండ్, కమ్యూనికేషన్స్ కేంద్రం (సిటీ ఆపరేషన్స్ సెంటర్) సందర్శన - సిటీ ఆపరేషన్స్ సెంటర్ పనితీరు పరిశీలన సిఎంఆర్ సెంట్రల్‌లో కమ్యూనిటీ బిన్స్ సందర్శన**
**- లాసన్స్‌బే పార్క్, కంపోస్టింగ్ పిట్స్ పరిశీలన - కంపోస్టింగ్ తయారీ విధానం తెలియజెప్పిన కమిషనర్**
**- ప్రజలను చైతన్యవంతం చేయడంలో కృతికృత్యులం- కిర్లంపూడి లే అవుట్ కంపోస్టుయార్డు వివరాలు తెలిపిన ఉదయ్ షిర్మానీ**
**-తడి-పొడి చెత్త సేకరణ గురించి వివరాలు తెలుసుకున్న అబ్జర్వర్- పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడిన అర్చనా మట్టల్**
**- అపార్టుమెంట్‌వాసులకు స్పందన తెలుసుకున్న సెంట్రల్ అబ్జర్వర్- ఎం.వి.వి.బీచ్‌నిర్లా, జేదీప్, అయోధ్య అపార్టుమెంట్ల సందర్శన**
**- స్వచ్ఛ సర్వేక్షణ్ పై స్పందన కోసం 1969కు ఫోన్ చేయండి- స్మార్ట్ పాఠశాల, డిజిటల్ తరగతులు పరిశీలన**
**- బీచ్ రోడ్డులో ప్రజా మరుగుదొడ్డి పరిశీలన**

## - జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్







విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు సంబంధించిన రికార్డులు, కేంద్రాలను సెంట్రల్ అబ్జర్వర్ అర్చన మిట్టల్ బృందం శుక్రవారం పరిశీలించినట్లు జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సి.ఎం.ఓ.హెచ్. ఛాంబర్‌లో స్వచ్ఛ భారత్ డాక్యుమెంటేషన్‌లను పరిశీలించారు. అనంతరం కమాండ్, కమ్యూనికేషన్ కేంద్రం (సిటీ ఆపరేషన్స్ సెంటర్) ను సందర్శించి పనితీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్‌లో కమ్యూనిటీ బిన్స్ సందర్శించారు. అనంతరం లాసన్స్‌బే పార్కు, కంపోస్టింగ్ పిట్స్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. కంపోస్టింగ్ తయారీ విధానం గురించి కమిషనర్ హరినారాయణన్ తెలిపారు. ప్రజలను పరిశుభ్రతపై చైతన్యవంతం చేసినట్లు వివరించారు.

కిర్లంపూడి లే అవుట్ సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న కంపోస్టింగ్, యార్డు నిర్వహణ, వివరాలను ఉదయ్ షిర్మాణి తెలిపారు. అనంతరం తడి-పొడి చెత్త సేకరణ గురించి స్థానికుల నుంచి వివరాలను అర్చన మిట్టల్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి జి.వి.ఎం.సి. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. అదేవిధంగా తడి- పొడి చెత్త సేకరణ గురించి స్పందన తెలుసుకున్నారు. తొలుత ఎం.వి.వి. బీచ్‌విల్లా, జేదీప్, అయోధ్య అపార్టుమెంట్స్ సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై స్పందన కోసం 1969 నెంబర్‌కు ఫోన్ చేసినది లేనిది తెలుసుకున్నారు. తదుపరి చినవాల్తేరు పాఠశాలలో నిర్వహిస్తున్న స్మార్ట్ పాఠశాల, డిజిటల్ తరగతులను పరిశీలించారు. అనంతరం బీచ్ రోడ్డులో ప్రజా మరుగుదొడ్డి పరిశీలించి, కేట్‌పై టాయిలెట్ వివరాలు అడుగగా కమిషనర్ వివరాలు తెలియజేశారు. పర్యటనలో సి.ఎం.ఓ.హెచ్ డా॥ హేమంత్, కిర్లంపూడి లే అవుట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్ షిర్మాణి, కిర్లంపూడి లే అవుట్ ప్రతినిధులు, రెండవ జోన్ ఏఎంఓహెచ్ డా॥లక్ష్మితులసి, మూడవ జోన్ ఎఎంఓహెచ్ డా॥ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలోనే అసలైన సంతృప్తి



మాధవధార : నిత్యం ప్రజలకు సేవ చేయ్యడంలోనే సంతృప్తిగా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవ వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం 39వ వార్డు మహత్‌కాలలో గల శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ ఆలయం వార్షికోత్సవం సందర్భంగా అన్నసం తర్పణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆలయం నిర్మించి పేద ప్రజలకు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అలయ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దానాల పాపారావు, ఎం.అప్పయ్యమ్మ, వాసుపల్లి నర్సియ్యమ్మ, గరికిన సత్యవతి, గొల్లమ్మ, వి.సూరిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఈబిసి అభ్యర్థులకు ఈ నెల 17వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరుగు ఇంటర్వ్యూలకు దరఖాస్తు దారులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు

రావికమతం : కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.సత్తి బాబు, డాక్టర్ కె.ధనశ్రీ గర్నికం, కొండెంపూడి గ్రామాల్లో సాగు చేస్తున్న మిరపలో ఎక్కువగా సెర్కో స్పోరా ఆకుమచ్చ తెగులు ఉన్నట్లు నిర్ధారించారు. ఈ తెగులు సోకిన ఆకులపై బూడిద రంగు మచ్చలు ఏర్పడి ఆకులు పండుబారి రాలిపోతాయని, కాబట్టి రైతులు వెంటనే కార్బండజమ్ 1 గ్రాము లేదా ముంకో జెట్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. లేకపోతే పంట అంతా నష్టం జరుగుతుందని తెలిపారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

టెండరు సంఖ్య. WTG-02-Vehicle-SrDOM

పని పేరు: సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్/ వాల్తేరు, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (M)/వాల్తేరు మరియు & ఏరియా రైల్వే మేనేజర్, వాల్తేరు మార్షలింగ్ యార్డు/ఈస్ట్ కోస్ట్ రైల్వే/వాల్తేరు వారి అధికారిక వాడకం కొరకు విశాఖపట్నం వద్ద మూపై ఆరు (36) నెలలు కాలంనకు 03 (మూడు) నెంబర్లు రోడ్ వాహనములు అనగా స్కార్పియో/ ఇన్నోవా/బోలెరో లేదా తత్ సమానమైన వాహనము (నాన్-ఏసి) రౌండ్ ది క్లాక్ (24 గంటలు) అద్దెకు సరఫరా చేయుట.

ప్రకటిత విలువ: ₹ 37,64,527.49, బయానా: ₹ 75,300/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,000/-, పూర్తి చేయు కాలం: 36 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 06.03.2018, టెండరు ముగింపు తేదీ & సమయం: 20.03.2018న 1530 గంటలు.

ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అట్లు అందిన మాన్యువల్ ఆఫర్లు తిరస్కరించబడతాయి.

ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్, వాల్తేరు

PR-716/I/17-18

# నిర్వహణ సామర్థ్యాలు పెంపొందించుకోవాలి



ఆంధ్రాయూనివర్సిటీ : కళాశాల స్థాయిలోనే విభిన్న కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థుల్లో నాయకత్వం, నిర్వహణ నైపుణ్యాలు అలవరతాయని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తున్న యాంత్రిక 2కె18 రెండు రోజుల సాంకేతిక కమ్మేళనంను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో సంస్థను, వ్యవస్థను నడిపించే దిశగా యువతరం రాణిస్తారన్నారు. తరగతి గదికి భిన్నంగా విభిన్న సామర్థ్యాలను అందిపుచ్చుకోవడానికి ఇటువంటి సదస్సులు ఉపకరిస్తాయన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా కార్యక్రమాలను నిర్వహించడం, సమిష్టిగా పనిచేస్తూ విజయవంతం చేయడం జరుగుతోందన్నారు. సమూహంలో పనిచేయడం, ఇతరులతో కలసి పనిచేయడం, విభిన్న కార్యక్రమాలను సమన్వయ పరచడం వంటి అనేక అంశాలు అలవరతాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య ఎస్.కె భట్టి మాట్లాడుతూ గత ఏడాది విద్యార్థులు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. విద్యార్థులకు వత్తిడిని దూరం చేసే విధంగా ఆటువంటి కార్యక్రమాలు నిలుస్తాయన్నారు. సదస్సులో భాగంగా వివిధ నమూనాలు, సాంకేతిక ప్రదర్శన నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థి అద్యక్షురాలు జి.గాయిత్రి విశ్వనాథ్ మాట్లాడుతూ యువతకు మేధో మధన కార్యక్రమంగా రెండు రోజుల సదస్సు నిలుస్తుందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమం ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను వీసీ విడుదల చేశారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. WDS-29-GREENCO-2017-20

పని పేరు: డీజిల్ లోకో షెడ్, విశాఖపట్నం కొరకు మూడు సంవత్సరాల కాలంనకు గ్రీన్ కో (GREEN CO) రేటింగ్.

పని విలువ సుమారు: ₹ 5,90,000/-, బయానా: ₹ 11,800/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,000/-, పని పూర్తి చేయు కాలం: 04 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 20.03.2018న 1600 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ మెకానికల్ మేనేజరు (D), విశాఖపట్నం

PR-718/I/17-18

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పనులు**

ప్రకటన నెం. eT-BR/WAT-02-2018, తేదీ. 07.02.2018

పని పేరు: పలాస-విశాఖపట్నం మెయిన్ లైను పైన దూసి-పొందూరు సెక్షన్ మధ్య ముఖ్యమైన వంతెన నెం. 1383 అప్ (4x45.70+1x41.75 +2x45.70M) TH.GR కొరకు యోక్ చానెల్స్ రిపేర్లుతోపాటు స్టీల్ ట్రాఫ్స్ గాల్వనైజింగ్ యోక్ బెండింగ్ మరియు సరఫరా & ఫాబ్రికేషన్ మరియు 40MM వ్యాసపు బోల్టులు రీ-రివిటింగ్ మరియు ఫ్లోర్ సిస్టమ్ యొక్క మెటలైజింగ్.

పని విలువ సుమారు: ₹66,26,781.20, బయానా: ₹ 1,32,540/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 22.03.2018న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), భువనేశ్వర్

PR-719/I/17-18

# విజయభాను సంపాదకీయం

## దురవస్థలో బ్యాంకులు

దేశ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణం వెలుగులోకి రావడంతో మన పబ్లిక్ రంగ బ్యాంకులు ఎంత దురవస్థలో ఉన్నాయో తెలుస్తున్నది. వేల కోట్ల రూపాయలను మింగిన బడాబాబులు ఎంత సాఫీగా దేశం విడిచి వెళ్ళగలరో మరోసారి వెల్లడైంది. పబ్లిక్ రంగ బ్యాంక్ అయిన పంజా బ్ నేషనల్ బ్యాంకు నుంచి వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పదకొండున్నర వేల కోట్ల మేర మోసంచేసి దేశం నుంచి చల్లగా జారుకున్నాడు. గతంలో విజయ మాల్యా అనే మద్యం వ్యాపారి బ్యాంకులను నిండా ముంచి, కోర్టులలో కేసులు నడుస్తుండగానే, సంచీ సరంజామా సర్దుకొని విమానంలో వెళ్ళిపోయాడు. ఇప్పుడు నీరవ్ మోదీతో పాటు మరో మూడు వజ్రాల వ్యాపార సంస్థలు కూడా మోసం పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేశాయని అంటున్నారు. నీరవ్ మోదీ బ్యాంకులను అత్యంత సులభంగా మోసంచేసిన తీరు ఆశ్చ ర్యం కలిగిస్తున్నది. ఒక బ్యాం కు మరో బ్యాంకు శాఖకు అవగాహనా లేఖ (లెటర్స్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ లేదా ఎల్ఓయూ) ఇవ్వడం సాధారణం. రుణగ్రహీత సొమ్ము చెల్లించకుంటే తాను చెల్లిస్తానని హామీ ఇవ్వడమే ఈ అవగాహనా లేఖ. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఇచ్చిన ఎల్ఓయూ ఆధారంగా విదేశాలలోని రెండు ఇతర బ్యాంకుల శాఖలు సొమ్ము చెల్లించాయి. అయితే నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాం కు ముంబయి బ్రాంచిలోని అధికారులతో లాలూచీ పడి అవగాహనా లేఖలు పొందారు. ఈ లేఖలు అంతర్జాతీయస్థాయిలో బ్యాంకు శాఖల మధ్య సాగే స్విఫ్ట్ నెట్‌వర్క్ ద్వారా వెళ్ళాయి. ఇతర బ్యాంకు శాఖలకు అవగాహనా లేఖలు ఇచ్చినట్టు పంజాబ్ నేషనల్ బ్యాంకు మూల సమాచారంలో నమోదు కాలేదు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఈ మోసంపై అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్టు ప్రకటించింది. కానీ పెద్దలకు తెలువకుండా వేల కోట్ల రూపాయల మేర మోసం సాగడం సాధ్యమా? భారతీయ బిలియనీర్ల జాబితాలో నీరవ్ మోదీది 57వ స్థానం! ప్రపంచంలోని పెద్ద దేశాలలో ఈయన వజ్రాల దుకాణాలున్నాయి. ప్రపంచ ప్రముఖ సుందరాంగుల మెడలో వీరి ఆభరణాలు తళు కులీనుతుంటాయి. కుంభకోణం బయటపడటానికి వారంరోజుల ముందు దావోస్‌లో ప్రధాని మోదీ గ్రూప్ ఫొటోలో ఈ పెద్ద మనిషి కూడా ఉన్నాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఫిర్యాదు మేరకు, సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందే ఆయన దేశం నుంచి ఉడాయించాడు. ఘనత వహించిన నీరవ్ మోదీ వెళ్ళడానికి వెసులుబాటు కల్పించిన తరువాతే, ఈ కేసు నమోదు తతంగం సాగిందా అనేది చెప్పడం కష్టం. పీఎన్‌బీలో ఇటువంటి బాగోతం సాగ డం ఇది మొదటిసారి కాదు. ఐదేండ్ల కిందట విన్‌సమ్ గ్రూప్ అనే వజ్రాల వ్యాపార సంస్థ స్టాండ్‌బై క్రెడిట్ లెటర్స్‌ను ఉపయోగించి 160 0 కోట్ల రూపాయల మేర పీఎన్‌బీకి టోకరా ఇచ్చింది. దీనిపై సీబీఐ దర్యాప్తు సాగుతూనే ఉంటుంది. విన్‌సమ్ గ్రూప్ యజమానులైన మెహతాలు మళ్ళా భారత్‌లో అడుగుపెట్టలేదు. సేయింట్ కిట్స్‌లో పౌరసత్వం తీసుకొని సింగపూర్, దుబాయిలలో సుఖంగా ఉన్నారు. నీరవ్ మోదీ కూడా దేశాలు తిరుగుతున్నారని, లండన్‌లో స్థిరపడవచ్చునని తెలుస్తున్నది. కంప్యూటర్లు, కేంద్రీయ సమాచార వ్యవస్థలు గల నేటి కాలంలో- ఒక బ్యాంకు శాఖ వేల కోట్ల రూపాయల మేర మరో బ్యాంకు శాఖకు హామీ ఇచ్చి సొమ్ము ఇప్పిస్తే, ఏండ్ల కొద్ది ఆ విషయం బయటపడకుండా ఉండటమేమిటి? పీఎన్‌బీ శాఖ నుంచి అధికారికంగా లేఖ పోయింది కనుక పోయిన సొమ్ముకు ఈ బ్యాంకు బాధ్యత వహించవలసి వస్తుంది. కానీ మోసపూరిత లావాదేవీ కనుక, విచారణ సాగుతున్నందున, ఇప్పుడు తాము సొమ్ము ఇవ్వలేమనేది పంజాబ్ నేషనల్ బ్యాంకు వైఖరి. అంటే సొమ్ము ఇచ్చిన బ్యాం కులు ఇప్పట్లో వసూలు చేసుకోలేవు. ఈ కుంభకోణం నేపథ్యంలో పబ్లిక్‌రంగ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఏ బ్యాంకులోని ఏయే శాఖలోఎంత మేర గల్లంతయిందో, అది ఎప్పుడు బయటపడుతుందో తెలువదు. వాటి ప్రభావం బ్యాంకింగ్ వ్యవస్థపై ఏ విధంగా ఉంటుందో చెప్పలేని పరిస్థితి. ఇప్పటికే ఈ బ్యాంకుల మొండి బకాయిలు ఏడున్నర లక్షల కోట్ల మేర ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న తోడ్పాటు రెండున్నర లక్షల కోట్ల మేర ఉంటుంది. ఇట్లా ఒక్కో బ్యాంకులో వేల కోట్ల రూపాయల మేర కుంభకోణాలు సాగితే, ప్రభుత్వం ఇస్తాన న్న తోడ్పాటు ఏ మూలకూ సరిపోదు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడటానికి రెండు మార్గాలపై చర్చ సాగుతున్నది. ఒకటి బెయిలవుట్ విధానం- ప్రజాధనంతో బ్యాంకులను ఆదుకోవ డం. రెండవది బెయిలిన్ విధానం- ఖాతాదారుల సొమ్మును కాజేయడం.

### పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులు

## ఎవరి కోసం? ఎందు కోసం?



విశాఖపట్నం: విశాఖలో ప్రపంచ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా వరుసగా మూడవసారి నిర్వహించ బోతున్నది. కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేసి ప్రభుత్వం నిర్వ హిస్తున్న ప్రపంచ పెట్టుబడుల సదస్సు వలన ప్రజలకు ఒరిగేదేమిటని ప్రజాసంఘాల నేతలు ప్రశ్నించారు. శు క్రవారం పలు ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో వీజెఎఫ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భగా ఐఎఫ్‌టియూ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ కేంద్రంగా రెండు సీఐఐ సదస్సులు నిర్వహించినా ఒక పరిశ్రమ కూడా రాలేదని కనీస ఉద్యోగాలు కూడా ఎవ్వరికీ దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 24 నుంచి మూడు రోజులు విశాఖలో సదస్సు నిర్వహణ నేపథ్యంలో అదే మూడు రోజులు రాష్ట్రస్థాయి ప్రజా సంఘాల నేతలు, మేధావులు, ప్రముఖులందరితో వీజెఎఫ్‌లో సమావేశం నిర్వహించి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నేత మల్లేష్, రోహిణీ, వజ్జిపర్తి శ్రీనివాస్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 18 నుండి

## చైత్రపూర్ణిమ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలాధారణ

విజయనగరం: స్థానిక ఫూల్‌బాగ్ లక్ష్మీగణపతి కాలనీలో వేంచేసియున్న శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో చైత్రపూర్ణిమ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాల ధారణ ఫిబ్రవరి 18 నుంచి మార్చి 31వ తేదీ వరకు జరుగుతుందని ఆలయ ధర్మకర్త కర్రి వేంకటరమణ సిద్ధాంతి తెలిపారు. శుక్రవారం దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలదీక్ష 18వ తేదీ నుండి, అర్ధమండల దీక్ష మార్చి 11వ తేదీ నుండి ఏకాదశ దీక్ష మార్చి21వ తేదీ నుండి ప్రారంభించబడునని తెలియజేశారు. మార్చి 31వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి స్వామివారి కావడి ఊరేగింపు పట్టణ పురవీధుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ సేవా సంఘం కమిటీ అధ్యక్షులు బేతా కృష్ణారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దన్నాన రామ్మూర్తి, జగన్నాధరెడ్డి, పైడిరాజు, కోశాధికారి వి.సతీష్, ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, అగస్త్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి 8 తరగతుల విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

కొయ్యూరు : ఈ ఏడాది వేసవి సెలవుల్లో మూడు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు నెల రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఏటిడబ్ల్యూఒ ఎస్.శ్రీనివాస్ అన్నారు. మండలంలో కొయ్యూరు బాలుర పాఠశాల-1, రాజేంద్రపాలెం బాలికల పాఠశాల, నడింపాలెం బాలుర, రావణాపల్లి బాలికల పాఠశాలల్లో ఈ క్యాంపు నిర్వహించనున్నట్టు చెప్పారు. విద్యార్థులను అలరిం చేందుకు అవసరమైన కార్యక్రమాలను ఏర్పాటు చేసే యోజనలో అధికారులు ఉన్నారన్నారు. బాలురకు నడింపాలెం, కొయ్యూరుల్లో బాలికలకు రావణాపల్లి, రాజేంద్రపాలెంలో క్రీడలతో పాటు వివిధ సబ్జెక్టులపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనికి అవసరమైన ప్రణాళికను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులకు శని, ఆదివారాల్లో మానసిక నిపుణుడు బాలకృష్ణతో ప్రత్యేక తరగతులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. 17న పెదమాకవరం, కొమ్మిక, 18న రావణాపల్లి, కొయ్యూరులో ఈ తరగతులు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ తరగతులు నిర్వహించే కేంద్రాలకు హెచ్ఎంలంతా తమ పాఠశాలల విద్యార్థులను పంపాలని ఆదేశించారు. పరీక్షల పై భయం పోగొట్టి, ఎక్కువ మార్కులు పొందేందుకు అవసరమైన మెలకు వలను చెబుతారని ఆయన తెలిపారు.

## పోటాపోటీగా గుర్రపు పందాలు



రోలుగుంట : మండలంలో కొండపాలెం గ్రామంలో శ్రీ పోతురాజుబాబు పండుగ సందర్భంగా గ్రామ సమీపంలో అల్లు చిన్నోడు పాకల వద్ద జిల్లా స్థాయిలు గుర్ర పందాలు బంటు చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి విశాఖపట్నంనకు చెందిన అబ్బాస్ గుర్రానికి లభించింది. రెండవ బహుమతి చోడవరం మండల విజయరామరాజుపేట గ్రామానికి చెందిన గాంధీరామ్‌కు మూడవ బహుమతి రావికమతం మండలానికి చెందిన బెన్నవరం గ్రామానికి చెందిన సంజీవ్‌కు లభించాయి.

మొదటి బహుమతి 10వేల నగదు, రెండవ బహుమతి 7వేలు నగదు, మూడవ బహుమతి 5వేలు నగదు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంటు రమణ, పాల సొసైటీ అధ్య క్షులు బంటు శ్రీను, మండలంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గన్నారు. ఈ బహుమతులను ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్. రాజు చేతుల మీదుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు.

### మరుగుదొడ్ల నిర్మాణంపై రోజువారీ లక్ష్యాలు : జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం, : జిల్లాను ఈ నెలాఖరు నాటికి బహిరంగ మలవిసర్జన రహితంగా రూపొందించాల్సి వున్నందున అన్ని మండలాలకు రోజువారీ లక్ష్యాలను కేటాయిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. మండలస్థాయి అధికారులంతా ఈ నెలాఖరు వరకు తమకు కేటాయించిన లక్ష్యాలపై దృష్టిసారించి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లతో కలెక్టర్ శుక్రవారం రెండో విడత మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులపై కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఆ తర్వాతి స్థానంలో వున్న వారికి బిల్లుల చెల్లింపు బాధ్యతలు అప్పగించాలని, తద్వారా చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. మరుగు దొడ్లకు చెల్లింపుల విషయమై ఇకపై రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రెండుసార్లు వీడియో, టెలికాన్ఫరెన్సుల ద్వారా సమీక్షిస్తామని కలెక్టర్ చెప్పారు.

### సమకవి సమయం

## 'అధిష్ఠాన పాలన'

వాడే! వాడే! వాడే!
వాడి కత్తి వాడే!
వాడి కత్తికి రెండు వైపుల వాడే!
మనం నిర్మించుకున్న సమాజం వాడే!
ఏ పార్టీ వాడైతేనేం
వాడే అధిష్ఠాన పాలన వాడే!... ॥వాడే॥
కూడికలు వాడే!
తీసి వేతలు వాడే!
ధూమపాన - మద్యపాన
నిషేధ పదార్థాల - నిషేధ హెచ్చరికలు వాడే!
బారుషాపులకు - బెల్టు షాపులకు లైసెన్స్‌లు
యిచ్చింది వాడే!
క్యాన్సర్, టిబిలు వస్తే;
ఉచిత వైద్య సేవలు అందించింది వాడే!
వాడే అధిష్ఠాన పాలన వాడే!... ॥వాడే॥
ధరలు పెంచింది వాడే!
ధరలు దించింది వాడే!
వాత్సల్యం చూపించింది వాడే!
విష జ్వాలలు కక్కింది వాడే!
కోతుల్లా! మనలను గెంతులు వేయిస్తున్నది వాడే!
వాడే అధిష్ఠాన పాలన వాడే!... ॥వాడే॥
సమాజ నిర్మాణానికై దోహదపడుచున్నది వాడే!
చట్టమున్నదంటున్నది వాడే!
చట్టపు దారిని మళ్లిస్తున్నది వాడే!
గతంలో ఏలే పార్టీ వాడి లొసుగులు
వెలికి తీసి ముసుగులు వెయించి
బోనులో తోయ్యించింది వాడే!
వాడే అధిష్ఠాన పాలన వాడే!... ॥వాడే॥
ధిక్కారం చేయలేని వాడే!
ఎదుర పార్టీ వాడే!
ఏ పార్టీ పాలన వచ్చినా! చేసే పని అదే!
వాడే, వాడిలాగే!
ఏ ఎండకు - ఆ గొడుగు పట్టేవాడే ఓటరు
అడుగు -మడుగులు వత్తేవాడే ఉద్యోగి... ॥వాడే॥

...కవితా రచన
యల్.సిద్ధా
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: విదియ తె.3.53; శతభిషం ఉ.11.01; సా.వ.5.41ల 7.21 | శనివారం 17-02-2018

**మేషం** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది.పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శి స్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయం లోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి.

**సింహం** : ని ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

**కన్య** : ఆలయ సందర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి.

**తుల** :ప్రయాణాలలోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు.. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత.

**ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించుకోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.

**మకరం** :అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**కుంభం** : దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు.

**మీనం** : దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

### సంకీర్తన




నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని "ఆకలి వేయలేదా?" అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### దశావతార పూజా ఫలితం !



శ్రీమహావిష్ణువు అనేక అవ తారాలను ధరిస్తూ వచ్చాడు. వాటిలో 'దశావతా రాలు' అత్యంత విశిష్టతను సంత రించుకుని కనిపిస్తూ వుంటాయి. మత్స్యావతారం ... కూర్మావతారం ... వరాహావ తారం ... నృసింహావతారం ... వామనావతారం ... పరశు రామావతారం ... రామా వతారం ... కృష్ణావతారం ... బుద్ధావతారం ... కల్కి అవతారం .. దశావతారాలుగా చెప్పబడుతున్నాయి.

వీటిలో కల్కి అవతారాన్ని స్వామివారు ధరించనున్నట్టు పురాణాలు చెబుతున్నాయి. ఇక స్వామివారు ధరించిన ఏ అవతారాన్ని తీసుకున్నా లోక కల్యాణమే దాని వెనుక ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తూ ఉంటుంది. దుష్ట శిక్షణ ... శిష్ట రక్షణ చేయడం కోసం ... ధర్మాన్ని పరిరక్షించడం కోసం ఆయా సందర్భాల్లో శ్రీమన్నారాయణుడు ఈ అవతారాలను ధరించడం జరిగింది. అందుకు ఆ స్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ ... సదా ఆయన అనుగ్రహాన్ని ఆశిస్తూ 'దశావతార వ్రతం' చేయాలని ఆధ్యాత్మిక గ్రంధ్యాలు చెబుతున్నాయి.

భాద్రపద శుద్ధ దశమినాడు పూజా మందిరాన్ని అలంకరించుకుని ...

దశావతారాల చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఉపవాస దీక్షను చేపట్టి .. అత్యంత భక్తి శ్రద్ధలతో దశావతారాలను పూజించవలసి వుంటుంది. ఈ విధంగా చేయడం వలన సమస్త పాపాలు నశించి, శ్రీమన్నారాయణుడి అనుగ్రహం కారణంగా సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబరులో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా 103 కేంద్రాలలో నిర్వహించు పరీక్షలకు హాజరగు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలను అందుబాటులో వుంచాలన్నారు. నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 5 సిట్టింగ్ స్క్వాడ్లను రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖల అధికారులతో ఏర్పాటు చేయాలని, వీరు పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తూ ఎటువంటి అవక తవకలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు పరీక్ష సమయాలలో నిరంతర విద్యుత్తు సరఫరా గావిం చాలన్నారు. రీజనల్ ఇన్ స్పెక్షన్ అధి కారి, జిల్లా పరీక్షా కమిటీ కన్వీ నర్ టి.నగేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్ష లను ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించబడతాయన్నారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు ఫిబ్రవరి 24 నుండి వారు చదువుచున్న విద్యాసంస్థల నుండి హాల్‌టికెట్లను పొందవచ్చని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని, పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 30 ని॥లు ముందుగానే చేరుకుని వారి సీట్లలో ఉండాలన్నారు.

అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఫిబ్రవరి 28 నుండి మార్చి 3 వరకు అరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతిగృహంలో భోజన వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి, వైద్య, విద్య, నగరపాలక సంస్థ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చంద్రన్న దళిత తేజం కార్యక్రమం విజయవంతం చేయాలి

నర్సీపట్నం : నర్సీపట్నం మండలంలో చంద్రన్న ముందడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపిపి సుకల రమణమ్మ కోరారు. శుక్రవారం మండల స్థాయి టీడీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మండలంలోని దళిత కాలనీలో తిరిగి వారి యొక్క సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సుకల రమణమ్మ


# 24కోట్ల పనిదినాలు శతశాతాం సాధించాలి

**- మార్చి నెలాఖరులోపు జిల్లా లక్ష్యం 2.46 కోట్ల పనిదినాలు సాధిస్తామన్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

**- రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్**




విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 24కోట్ల పనిదినాలు కల్పించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోగా, ఇంకా 13 లక్షల పనిదినాలు సాధించాల్సి ఉందని, ఈ ఆర్థిక సంవత్సరంలోపు శతశాతం లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. శుక్రవారం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పనుల ప్రగతిని సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాకు నిర్ణయించిన 2 కోట్ల 46లక్షల పనిదినాల లక్ష్యంలో ఇప్పటివరకూ ఒక కోటి 79 లక్షల పనిదినాలు సాధించామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోపు సాధిసామని తెలిపారు. రైతులను చైతన్య పరిచి లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఉపాధి హామీ పనుల్లో భాగంగా ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతంలో అంగన్‌వాడీ భవనాలు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా వున్న 77 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేస్తామన్నారు. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతంలో నెట్‌వర్కు సమస్యల వల్ల బ్యాంకుల నుండి పోస్టాఫీసులకు నగదు బదిలీ ఆలస్యం అవుతున్నందున, వేతనాల చెల్లింపులో కొంత ఆలస్యం అవుతున్నట్లు మంత్రి వివరించారు. విజయవాడ నుండి మంత్రితో కలసి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, కమిషనర్ రామాంజనేయులు, విశాఖ నుండి కలెక్టర్‌తో కలిసి జెడ్‌పీసిఇఓ. జయప్రకాష్ నారాయణ, కల్యాణ చక్రవర్తి, ఎస్.ఇ.మెహర్ ప్రసాద్, డిపిఓ కృష్ణవేణి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన వారు అభివృద్ధి చెందాలి

## ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు

సబ్బవరం: ఆర్థికంగా వెనుకబడినవారు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి (ఈబిసి) రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూలకు 93మంది దరఖాస్తు చేసుకోగా 24మందినే ఎంపిక చేశారు. ఎంపీపీ అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలం దిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలను మంజూరు చేద్దామనుకున్నారు కాని ఎంపికైన 24 మందికే రుణాలకు సిఫార్సు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాబూరావు, కె.సూర్యనారాయణ, బ్యాంకర్లు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న ఎంపీపీ



రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు

# కోడి పందాలు, గొలుసు దుకాణాలపై

## ప్రత్యేక పోలీసుల దాడులు



గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విజయనగరం : జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, కౌంటర్ ఇంటిలిజెన్స్ పోలీసులు జిల్లా వ్యాప్తంగా కోడి పందాలు, గొలుసు దుకాణాలపై ప్రత్యేక దాడులను నిర్వహించింది. బలిజిపేట మండలం సుభద్ర గ్రామంలో అక్రమంగా గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు తమటాన నరేష్, గెంబలి ధనుంజయలను అదుపులోకి తీసుకొని, తదుపరి చర్యల నిమిత్తం బలిజిపేట పోలీసులకు అప్ప గించారు. విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలో రాకోడు గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న ఐదు గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని, వారి నుండి మూడు కోడిపుంజులు, రూ.4, 700లను స్వాధీన పర్చుకొని, తదుపరి చర్యల నిమిత్తం విజయనగరం రూరల్ పోలీసు లకు అప్పగించారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో అక్రమంగా గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 70 మద్యం బాటిల్స్‌ను స్వాధీనపర్చుకొని, తదుపరి చర్యలనిమిత్తం బొండపల్లి పోలీసులకు అప్పగించారు. గంట్యాడ మండలం నీలావతి గ్రామంలో అక్రమంగా గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న అక్షింతల నాగేశ్వరరావును అదుపులోకి తీసుకొని, వారి నుండి 96 మద్యం బాటిల్స్‌ను స్వాధీన పర్చుకొని, తదుపరి చర్యల నిమిత్తం గంట్యాడ పోలీసులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# పట్టుదలే లక్ష్య సాధనకు ముఖ్య ఆయుధం

## శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి

నర్సీపట్నం : శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్య నారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు సమయాన్ని ప్రణాళికాబద్ధం చేసుకోవాలని, లక్ష్య సాధనకు పట్టుదలే ముఖ్య ఆయుధంగా మార్చు కోవాలన్నారు. ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ మాట్లాడుతూ యువ్వన దశలో విద్యార్థులు క్రమశిక్షణాయుతంగా ఉండి, తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ సంతోష్, ఏజిఎం.సురేష్, పాఠశాల ఇన్‌చార్జ్ సురేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జి మైథిలి, సత్యప్రభ, ఉపాధ్యాయ, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీలపై దాడులు చేసిన వారిని శిక్షించాలి

## మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ



వేపాడ : జిల్లాలో ఎస్సీ కులస్తులపై దాడులు చేస్తున్న పెత్తందార్లపై కేసులు పెట్టి అరెస్టులు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రం వేపాడలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మాలమహానాడు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షత కారణంగా జిల్లాలో రాను రాను ఎస్సీలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శృంగవరపు కోట నియోజకవర్గంలో మరింతగా దాడులు పెరగడం శోచనీయమన్నారు. ప్రతి వంద కేసుల్లో 30 కేసులు ఇక్కడ నుంచే నమోదు కావడం గర్హనీయమన్నారు. ప్రతి దళితుని ఇంట్లో అంబేద్కర్ చిత్రపటం ఉండాలన్న సత్సంకల్పంతో క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడుతున్న మాలమహానాడు ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలన్నారు. మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షునిగా వేపాడకు చెందిన రిక్కి అప్పారావును నియమిస్తున్నట్లు ఈ సందర్భంగా లోగిశ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాట పల్లి రామారావు, కెవిఆర్ సత్యనారాయణ, రిక్కి అప్పారావు, వెంకటేష్, గుడివాడ శ్రీనున తదితరులు పాల్గొన్నారు

**In the Honourable Court of the Senior Civil Judge at Vizianagaram.**

**OS 409/2016**

**Between:**
**Ulligundam Sanyasi Rao ...Plaintiff**
**And:**
**Ulligundam Venkata Subhalakshmi & others**

**SUIT NOTICE**

**To**
**D2: Ulligundam Venkata Kanaka Satya Subramanyam, S/o. భీమ కృష్ణారావు (Bhema Krishna Rao) R/o Boruvanipalem, Chinagadili Mandal, Visakhapatnam.**
**D3: Charimunda Venkata Krishna Kumari, W/o.(సీతారామయ్య) Seetharamayya, R/o Boruvanipalem, Chinagadili Mandal, VSP Dist.**
**D4: Datla Venkata Ramanamma W/o.Chandra Raju R/o Door No.1-118, Chinamushidiwada, Pendurthi Mandal, Visakhapatnam.**
**D5: Pericherla Venkata Narayana Raju, S/o.Suryanarayana Raju, Chinamushidiwada, Pendurthi Mandal, Visakhapatnam.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the same stands posted to **13-03-2018** for your appearance, on that day at **10.30 am** you should appear before the said Hon'ble Court either in person, or through an Advocate without fail, else the matter will be determined in your absence exparte.

**CHALLA VENKATA RAO**
**Advocate,**
**Kothavalasa,**
**Vizianagaram,**
**Cell : 9849614238**

### యువత - మహిళా సాధికారతపై అవగాహన

విజయనగరం : ఎంవిజిఆర్ ఎన్ఎస్ఎస్ విభాగంలో ఐదవ రోజు సందర్భంగా యువత - మహిళా సాధికారిత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహారాజ విజయరామ గజపతి కళాశాల దత్తత గ్రామం బొడ్డవలస పంచాయతీలో గ్రామ మహిళలకు రంగోళి పోటీ నిర్వహించారు. చిన్నారులకు లెయన్‌స్పూన్, మ్యూజికల్ చైర్ నిర్వహించారు. యువతకు క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల స్పెషల్ క్యాంప్ చివరి రోజు 17న ఎంవిజిఆర్ కళాశాల ప్రధానాచార్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ పిఓ డా.సర్వారావు మీడియాకు తెలియజేశారు. జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ విజయనగరం పరిధి ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ట్రైనింగ్ టీచర్ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువును అర్థాంతరంగా ఆపేసిన యువతీ యువకులకు ట్రైనింగ్ ఉచితంగా ఇచ్చి ఉపాధి కల్పించడంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేసన్ తోడ్పడుతుందని, ప్రస్తుత యువత ప్రభుత్వ కొలువుల కోసం మాత్రమే కాకుండా ఏదేని వృత్తిలో నైపుణ్యం సంపాదించాలని కోరారు. ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌ల్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం 4000 కోట్లు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు మహిళలు కుట్టుమిషన్ ట్రైనింగ్ కోసం, యువకులు కంప్యూటర్ ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంవిజిఆర్ కళాశాల ప్రధానాచార్యులు సంపూర్ణ మద్దతును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోపాడ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఓ డా.సర్వారావు, పాలవలస శ్రీనివాసరావు, ఇ.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

**మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**

**I.P.No.3/2018**

**Between:**
సుంకరి శ్రీను ...పిటీషనరు
**And :**
గుండు ఆదినారాయణ వగైరాలు ...రెస్పాండెంట్లు

**పబ్లిక్ నోటీసు**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ అయిన విజయనగరం జిల్లా, గజపతి నగరం మండలం, శ్రీరంగరాజపురం గ్రామము కాపురస్తుడు అయిన సుంకరి శ్రీను S/o పైడితల్లి పై కోర్టులో పై నెంబరు I.P 3/2018 కేసు దాఖలు చేసి సదరు పిటీషన్‌లో పిటీషనరు అయిన నా క్లయింట్‌ను దివాలాదారుడుగా తీర్మానించమని కోరుతూ (1) గుండు ఆదినారాయణ, తండ్రి లేటు గురువులు, రాబంద గ్రామము, మెంటాడ మండలము, విజయనగరం జిల్లా, (2) రౌతు సూకరాజు, తండ్రి లేటు పెదరామునాయుడు, కొత్త శ్రీరంగరాజపురం గ్రామము, గజపతి నగరం మండలము, విజయనగరం జిల్లా. (3) మొండు రాములు, తండ్రి లేటు నరసయ్య, పాత శ్రీరంగరాజపురం గ్రామం, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా. (4) రౌతు రామునాయుడు, కొత్త శ్రీరంగరాజపురం గ్రామము, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా, (5) కొర్నాన కృష్ణ, తండ్రి లేటు రామయ్య, పాత శ్రీరంగరాజపురం గ్రామము, గజపతినగరం మండలము, విజయనగరం జిల్లా. (6) ఆవాలు రాము, తండ్రి ముసలయ్య, డిటో (7) ఆగూరు తమ్మినాయుడు @ పెద్దయ్య, తండ్రి సన్యాసప్పడు, డిటో, (8) ఏనుగుల సూరి, తండ్రి లేటు అప్పలస్వామి, డిటో (9)మీసాల అప్పలనాయుడు, తండ్రి లేటు పైడితల్లి, డిటో, (10) వరుప్పల పైడిరాజు, తండ్రి లేటు సూర్యనారాయణ, డిటో (11) యిజ్జురోతు అచ్చంనాయుడు తండ్రి లేటు పెద అప్పలనాయుడు, డిటో,(12) యిజ్జురోతు నారాయణప్పడు తండ్రి అచ్చంనాయుడు, డిటో (13) నక్క రాము, తండ్రి లేటు అప్పలస్వామి, డిటో (14) పిన్నింటి రామకృష్ణ తండ్రి లేటు జామరాజు, డిటో (15) బాలి పైడితల్లి తండ్రి లేటు అప్పలస్వామి, డిటో (16) రాడి ముత్యాలు తండ్రి గురయ్య, డిటో (17) ఆరిశెట్టి లక్ష్మి. ఎల్లమ్మ తండ్రి సన్యాసి, డిటో (18) ఆవాల కామయ్య తండ్రి లేటు కామయ్య, డిటో (19) బెల్లాన అచ్చంనాయుడు తండ్రి లేటు పోతునాయుడు, డిటో (20) తొడ్డి లచ్చమ్మ భర్త లేటు సూరి, దిగువ వీధి, గజపతినగరం గ్రామము, మండలము, విజయనగరం జిల్లా, (21) లెంక గౌరమ్మ భర్త లేటు గౌరినాయుడు డిటో, (22) వెలుగుల ఆదినారాయణ, చందకపేట గ్రామము, బొండపల్లి మండలము, విజయనగరం జిల్లా, (23) మొండు మంగమ్మ @ గాజుల సూరీడు తండ్రి రాములు, డిటో (24) తాడ్డి రాము, బుచ్చిరాజుపేట గ్రామము, మెంటాడ మండలము, విజయనగరం జిల్లా. (25) సుంకరి రాము, తమటాడ గ్రామము, బొండపల్లి మండలము, విజయనగరం జిల్లా, (26) కొట్యాడ అప్పలనాయుడు, కాలంరాజుపేట గ్రామము, గజపతినగరం మండలము, విజయనగరం (27) బాలి ఆది @ గౌరి భర్త సన్యాసప్పడు, పుంటిపెండి గ్రామము, గజపతినగరం మండలము, (28) రాంబార్కి బంగారమ్మ భర్త లేటు అప్పలనాయుడు, బూర్లి వీధి, గజపతినగరం గ్రామము మండలము, విజయనగరం జిల్లా (29) తానా నాగరాజు తండ్రి చంద్రయ్య C/o పొట్టా అప్పలరాజు, గజపతినగరం గ్రామము, మండలము, విజయనగరం జిల్లా వారిపై దాఖలు చేసిరి. సదరు I.P.3/2018 లో ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారి ఎదుట తేది 28-02-2018 ఉదయం గం॥10.30 ని॥లకు హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించడమగును.

**Sri. D.Rama Rao**
**Advocate**
**Vizianagaram**
**Cell : 98480 54656**
**8466999127**

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి



యానాం : విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను యానాంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పెరిరోడ్డులోని గల శ్రీకృష్ణదేవరాయలు కాంస్య విగ్రహానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, సిఐ గిడ్ల సత్యనారాయణ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సోజన్, మంగాసత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. సుబ్బారావు, సమాచార శాఖ అధికారి కాళ్ళ సత్యనారాయణ, పి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాదగయ ఈవో దారబాబు సస్పెన్షన్

**- దారబాబును సస్పెండ్ చేస్తూ దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ**

**- శ్రీపాద శ్రీవల్లభ సంస్థానంలో ఈవోగా అక్రమాలకు పాల్పడినట్లు అభియోగం**



అన్నవరం/పిఠాపురం : తూ.గో.జిల్లా పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి దేవస్థానం ఈవో మరియు శ్రీ పాద వల్లభ ఎఈవో చందక. దారబాబును సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమీషనర్ అనూరాధ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు. అయితే ఇటీవల మహా సంస్థానం నిర్వహణ భాద్యతల విషయంలో ఈ నెల10వ తేదీన సంస్థానం భాద్యతలు పర్యవేక్షణకు వచ్చిన అన్నవరం దేవస్థానం ఆలయ ఉద్యోగి ఈవో సీసీ అమ్మిరాజుపై చేయి చేసుకొవడం, అక్కడకు వచ్చిన అధికారులతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి ఫిర్యాదులపై దేవాదాయ శాఖ ఆర్జేసి త్రినాధరావు నిర్వహించిన విచారణలో దారబాబు మహాసంస్థానం ఈవోగా ఉన్న సమయంలో శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం సేవా సంఘాలలో పనిచేస్తున్న 57 మంది ఉద్యోగుల జీతాలను అనుమతి లేకుండా పెంచినట్లు అలాగే రెండు సంస్థల్లో నిభందనలకు విరుద్దముగా 13 మంది ఉద్యోగులను నియమించినట్లు దేవాదాయశాఖ నిర్వహించిన విచారణలో తేలడంతో ఆయనను విధుల నుండి తప్పించారు. అన్నవరం దేవస్థానం ఈవో ఎమ్ జితేంద్ర మహా సంస్థానం ఈవోగా భాద్యతలు స్వీకరించిన తరువాత మహాసంస్థానం ఏఈవో ఉన్న చందక.దారబాబు ఆయనకు సహకరించ లేదు. అదేవిధంగా అన్నవరం దేవస్థానం ఈవో సీసీగా ఉన్న అమ్మిరాజుపై చేయిచేసుకొన్న సంఘటనకు సంభందించిన సీసీ పుటేజీని మాయం చేయడాన్ని కమీషనర్ అనూరాధ తీవ్రంగా పరిగణించి పాదగయ ఈవో దారబాబును సస్పెండ్ చేసారు. అయితే దారబాబు సస్పెండ్‌తో ఖాళీ అయిన కుక్కుటేశ్వరస్వామి ఆలయానికి ఇన్ చార్జి ఈవోగా పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయ సహాయ కమీషనర్ ఆర్.పుష్పానందంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

# చంద్రన్న బీమా పేద ప్రజలకు గొప్పవరం




పరవాడ: రాష్ట్ర పభుత్వము ప్రవేశ పెట్టిన చంద్రన్నభీమా పదకం పేద ప్రజలుకు గొప్ప వరమని బీమామిత్ర యేసురత్నం అన్నారు. శుక్రవారము అమె విజయభాను ప్రతినిదితొ మాట్లడుతూ చంద్రన్న బీమా-పేదలు పాటి దీమాఅని, ఇప్పడు వరకు పరవాడ మండలములో నూట నలభై నాలుగు మంది లబ్దిదారులుకు కోటి ఇరవై నాలుగు లక్షలు రూపాయాలు అందజేసామని అన్నారు. రోడు ప్రమాదాలు పదహరు, రెండు లక్షల రూపాయాల లబ్దిదారులు పదన్నాలుగు మంది మరియు ముప్పై వేల లబ్దిదారులు నూటపదమూడుమందికీ చంద్రన్న బీమా అందజేసామని అన్నారు. ఇప్పటి వరకు చంద్రన్న బీమాలో సభ్యుత్వములేని వారు ప్రతిఒక్కరు చంద్రన్న బీమాలో చేరాలని అమె కోరారు.

# సెంట్రల్ గవర్నమెంట్ నోటరీ పబ్లిక్‌గా రత్నాకర్ నియామకం



విశాఖపట్నం : సెంట్రల్ గవర్నమెంట్ నోటరీ పబ్లిక్‌గా శివకోటి వెంకట రత్నాకరరావు నియమితులయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ లా & జస్టిస్ డిపార్టుమెంట్ ఆఫ్ లీగల్ అఫైర్స్ శాస్త్రి భవన్ నుంచి ఈ మేరకు రత్నాకర్‌కు నియామకపు ఉత్తర్వులు అందాయని నోటరీ రత్నాకర్ రావు తెలిపారు. ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను 2008లోని న్యాయవాదిగా నోటరీగా కొనసాగానన్నారు. ప్రస్తుతం జాయింట్ సెక్రెటరి టు గవర్నమెంట్ లీగల్ అడ్వైజర్ రఘువీర్ సింగ్ వర్మ నోటరీని రెన్యువల్ చేసి ఉత్తర్వులు పంపారన్నారు.

ప్రస్తుతం నేను న్యాయవాదిగా ఉంటూ నోటరీగా కొనసాగుతు న్నానన్నారు. తాను 2023 వరకు నోటరీగా కొనసాగుతానన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నోటరీగా రెన్యువల్స్ లేని కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం తనను నోటరీ రెన్యువల్ చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరి ఎ.సాయిబాబా, పూసర్ల బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆనందలహరి కార్యక్రమాన్ని ప్రారంభించిన యడ్ల.బేతాళుడు

అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం -ూ.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం యంపీపీ స్కూల్లో ఆనంద లహరికార్యక్రమాన్ని తొండంగి మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ యడ్ల రాజా ప్రాంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యా విధానంలో పాఠ్యపుస్తకాలు బదులుగా పిల్లలు ఆట పాటలు ద్వారా విద్య నేర్చుకుంటూ, కాల నిర్ణయ పట్టికతో సంబంధం లేకుండా రివర్ టైడ్ ద్వారా రూపొందించినది అని తెలిపారు. రాష్ట్రంలో చిత్తూరు జిల్లా మదనపల్లిలో గల రుషివేలి పాఠశాలలో అమలు జరుగుతున్న విద్యా విధానాన్ని తొండంగి మండలానికి రావటం గర్వకారణము అని యడ్ల.రాజా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదనోపాధ్యాలు సత్యారావు, మండల విద్యాశాఖ అధికారి షేక్.బాబ్జి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 18న ఉచిత వైద్య శిబిరం

యానాం : సుగరు మరియు ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ నెల 18న ఉచిత వైద్య పరీక్షలను ఉచిత వైద్య శిబిరంలో నిర్వహిస్తున్నట్లు యానాం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కంచెర్ల రామలింగేశ్వర వీరరాజు కార్యదర్శి ముమ్మిడి శ్రీవీర నాగప్రసాద్ తెలిపారు. స్థానిక కామిసెట్టివారి వీధిలో గీతా మందిరంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రొగులకు వైద్య పరీక్షలతోపాటు ఇతర పరీక్షలు కూడా నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేయబడుతుందన్నారు. రోగులకు డాక్టర్ వి ఆర్ ఆర్ వసంత కుమార్, డాక్టర్ వి.ఎం. కిరణ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను చేయనున్నారన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో అందరూ పాల్గొని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

## గిరియంపేటలో బేటీ బచావో బేటీ పడావో పై ఇంటింట ప్రచారం

యానాం : ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలను చదివించండి అంటూ విద్యార్థులు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం గిరియంపేటలో స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ అధికారి చింతారామజోగి పర్యవేక్షణలో ఆడపిల్లలను రక్షించండి, చదివించండి అనే అంశంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు గిరియంపేట గ్రామ వీధులలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైద్యం, పౌష్టికాహారం, మహిళ హక్కులపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రకమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివ గాయత్రి, డాక్టర్ షర్మిలా, హెచ్ఎం డి. త్రిమూర్తులు, బి. శ్రీనివాసరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కేసులు పరిష్కారం

పెద్దాపురం : భార్యబర్తలకు సంబంధించిన కేసులను పెద్దాపురం పోలీసు స్టేషన్లో పరిష్కరిస్తున్నట్లు పెద్దాపురం డిఎస్పి సిహెచ్ రామారావు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భార్యాబర్తలు చిన్న చిన్న కలహాలతో దూరం అవుతున్నారని దీనివలన వారిపై ఆదారపడిన పిల్లలు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం గమనించిన జిల్లా ఎస్పీ ప్రతిపోలీస్ స్టేషన్‌లోను ఈ ఫ్యామిలీ కౌన్సిల్ కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రసన్న వీరయ్యగౌడ, ఎస్ఐ కృష్ణభగవాన్, మహిళాన్యాయవాది శ్రీవాణి, నూతలపాటి అప్పలకొండ మండవిల్లి భాస్కరరావు పాల్గొన్నారు.

## శిక్షణ సద్వినియోగం చేసుకోండి

పెద్దాపురం : మహిళలు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని స్వరాజ్య అభ్యుదయ సేవాసమితి అధ్యక్షురాలు యాళ పద్మలత కోరారు. పెద్దాపురం పట్టణ పద్మనాభ కాలనీలో ఎంఇడీపీ ద్వారా నాబార్డు ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. మహిళకు జూట్ బ్యాగ్ తయారీపై శిక్షణ కార్యక్రమం 15 రోజులపాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎం ప్రసాద్, సాయిలక్ష్మీ, వినోద్ పాల్గొన్నారు.

## సింగనబందలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి మండలం సింగనబంద గ్రామంలో నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా కురపలి కాలువ అభివృద్ధి పనులు మరియు తుమ్మల చెఱువు అభివృద్ధి పనులుకు శంకుస్థాపన చేశారు. దళిత తేజం కార్యక్రమంలో భాగంగా లక్ష్మపురంలో అంబేద్కర్ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అరిప్పించారు. అనంతరం దళిత వాడలలో టి.డి.పి.నాయుకులు పర్యటించి సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు గారు, ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్ గారు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు గారు, జిల్లా టి.డి.పి రూరల్ మహిళా అధ్యక్షురాలు లీలావతి, తగరపువలస టి.డి.పి. డివిజన్ అద్యక్షులు కొప్పల. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజాక్‌కు ఉత్తమ డ్రైవర్ అవార్డు



అమలాపురం : ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా అమలాపురం డిపోకు చెందిన మహ్మద్ అబ్దుల్ రజాక్‌కు విజయనగరం జోన్‌లో 2016-17 ఉత్తమ డ్రైవర్‌గా అవార్డును ఎక్లోషిన్ ఎంపికల్లో మొదటి స్థానాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఆర్టీసి హౌస్‌లో 14న జరిగిన రాష్ట్ర రోడ్డు రవాణాశాఖామంత్రి కె అచ్చంనాయుడు, ఆర్టీసి ఎండి, వైస్ ఛైర్మన్ ఎం మాలకొండయ్యలు చేతులు మీదుగా ఉత్తమ డ్రైవర్‌గా , సన్మాన పత్రం, నగదుపురస్కారాన్ని అందుకున్నట్లు శుక్రవారం తెలిపారు. గతంలోకూడా రజాక్ ఇందనపొదుపు విభాగంలో ఉత్తమ డ్రైవర్‌గా ఆయన అవార్డులను పొందియున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అమలాపురం ఆర్టీసి డిఎం సుధాకర్, సిఐ, ఎంఎఫ్‌లతోపాటు ఉన్నత అధికారులు, కార్మికులు అభినందనలు తెలిపారు. ఆర్టీసి మరింత అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు.

# గంటాను విమర్శించే హక్కు వై.సి.పి. నేతలకు లేదు



భీమునిపట్నం : స్థానిక మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయములో జరిగిన సమావేశంలో వై.సి.పి నేత అమర్‌నాధ్ చేసిన వాక్యలకు భీమిలి టి.డి.పి. నాయుకులు ఘాటుగా స్పందించారు. సి.ఎం. చంద్రబాబు దేశంలో అందరి మన్నలు పొందిన మహాను బావుడని రూ. 16 వెల కోట్లు లోటు బడ్జెట్‌లో వున్న రాష్ట్రాన్ని ఎన్నో ఆటు పోటులను ఎదుర్కొని రాష్ట్రాన్ని అబివృది పథంలో నడుపుతూ ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుంటే ఆయనని విమర్శించడం హాస్యస్పదం అని భీమిలి టి.డి.పి. డివిజన్ అధ్యక్షులు గంటా.నూకరాజు అన్నారు. అలాగే గంటాను విమర్శించే హక్కు అమర్‌నాద్‌కి, రోజాకి లేదని ఓటమి మెరుగని సత్తావున్న నాయుకుడు గంటా.శ్రీనివాసరరావు అని భీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి అన్నారు. గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు మాట్లాడుతూ గంటాను విమర్శించే హక్కు అమర్ నాద్‌కు తగదని ఆయన నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో తగరపువలస టి.డి.పి జోన్ అద్యక్షులు కొప్పల రమేష్, టి.డి.పి జిల్లా ఉపాద్యక్షులు గాడు.వెంకటప్పడు, దళిత నాయుకుడు బాగం.గోపాలరావు, భీమిలి మండల టి.డి.పి. అద్యుక్షులు డి.ఎ.ఎన్ .రాజు, అడవివరం సొసైటీ అద్యక్షులు కర్రి.అప్పల స్వామి ,టి.డి.పి. నాయుకులు జి.పోలిరాజు, కాసరపు.నాగరాజు, వి.కోదండ, గిడుతూరి. శ్రీనివాసరావు, దాసరి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



*కె.జి.హెచ్. సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ చేతులమీదుగా 8న్యూస్ క్యాలండర్ అవిష్కరణ 8న్యూస్ ఎడిటర్ అప్పలరాజు, చిట్టిబాబు*

# వైభవంగా ప్రారంభమైన వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు

యానాం : శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద సర్ప వాహనంపై స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులసమక్షంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, ఎస్పి నితిన్‌గోహల్, దేవస్థానక మిటీ చైర్మన్ కె. ఉమాశంకర్‌లు పూజలు నిర్వహించి ప్రారంభించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో వాహనదారులు, వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛణ మధ్య, భారీఎత్తు బాణాసంచాకాల్పులు, పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ కోలాహలంగా కల్యాణ మహోత్సవారలు ప్రారంభమైయాయి. దరిపాడువున స్వామి వారికీ పూజలు నిర్వహించారు. ప్రతిఏటా ఈ ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దశాబ్ధాల కాలం నుండి ఈ ఉత్సవాలకు మంచి ఆదరణ లభిస్తుంది. గతంలో ఈ ఉత్సవాలు తెల్లవార్లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు అర్ధరాత్రి 12 దాటితే ఈ ఉత్సవాలు జరగపోవడంపై భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకొని దైవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా చేసేందుకు ఏర్పాట్లుచేయాలని భక్తులు కోరారు.

ఈ కార్యక్రమంలో వాహనదారులు, బెజవాడ బాపన్న నాయుడు కుటుంబ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ జి చంద్రరావు, మాజీ వైస్ చైర్మన్ పి. సూర్యప్రకాష్, ఎం. ఆనందరావు, ఎం సుబ్బా రావు, ఎం సత్తిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సత్యభాస్కర్, సిఐ జి సత్యనారాయణ, ఎస్ఐలు వి. శివకుమార్, కె. సుబ్బరాజు, బి. అపన్నరాజు, బి. కనకారావు, వివిధ గ్రామాలకు చెందిన పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెముడులంక పాఠశాలలో ఆనంద లహరి



ఆలమూరు : ఆలమూరు మండలంలోని చెముడులంక శివారు గాంధీనగరం పాఠశాలను, సూర్యారావుపేట ఎంపిపి పాఠశాలలను ఆనందలహరికి ఎంపిక చేసారు. శుక్రవారం వీరిని గాంధీనగరం పాఠశాలలో ఎంపిపి కొత్తపల్లి వెంకటలక్ష్మి, జెడ్.పి.టి.సి. దండంగి మమతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దూరమాద్యమం ద్వారా విద్యార్థులకు విద్యా, వైజ్ఞానిక, ఆటలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ.ఎమ్.సి. ఛైర్మన్ దూలం రామలింగేశ్వరరావు, ఉపసర్పంచ్ అడబాల ఆదినారాయణ, ఎంఈఓ ఎన్. రామచంద్రరావు, కార్యదర్శి ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల వివాదం పరిష్కారంతో జొన్నాడ ఇసుక ర్యాంపులో ఎగుమతులు ప్రారంభం

ఆలమూరు : ఆలమూరు మండలం, జొన్నాడ ఇసుక ర్యాంపులో కార్మికులకు తలెత్తిన వివాదం పరిష్కారం కావడంతో గత మూడురోజులుగా నిలిచిపోయిన ఇసుక ఎగుమతులు శుక్రవారం పునఃప్రారంభం కావడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ర్యాంపులో ఇసుక త్రవ్వకాలకు కొత్తగా సంధిపూడి, పినపళ్ల నుండి కార్మికులు వచ్చి ఎగుమతులు చేయడంతో వేరే గ్రామాల కార్మికులు రాకూడదని, తమ ఉపాధికి గండి పడుతుందని జొన్నాడ కార్మికులు అడ్డుతగిలి ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. దీనికి త్రిసభ్య కమిటీ సభ్యులు తహశీల్దార్ కె.పద్మావతి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎస్.ఐ. పి.దొరరాజులు చర్చలు జరిపి మండలంలోని ఎవరైనా ఇసుక ఎగుమతులు చేసుకోవచ్చునని జొన్నాడలో ర్యాంపు వుంది కాబట్టి, జొన్నాడ గ్రామ కార్మికులే ఇసుక ఎగుమతి చేయాలనే నిబంధన ఏమీ లేదని స్పష్టం చేసారు. సుదీర్ఘ చర్చలు అనంతరం దీనికి కార్మికులు అంగీకరించడంతో శుక్రవారం ఇసుక ఎగుమతులు జరిగాయి.

విజయభాను

# సాగరమాల స్కీమ్ పనులు శరవేగంగా చేయాలి

## - తగు సలహాలు, సూచనలు చేయండి - కలెక్టరేట్‌లో స్టేక్ హెూల్డర్స్‌తో సమావేశం

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖ సిటీ : జాతీయ రహదారులు 4/6 రోడ్ల నిర్మాణాలు, వెడల్పు అభివృద్ధిలో బాగంగా గాజువాక - గంగవరం - అచ్యుతాపురం వరకు చేపట్టబోయే సాగరమాల స్కీంనకు సంబంధించిన ప్రాజెక్టు పనులు త్వరిత గతిన చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దీని నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలను, సూచనలు, సలహాల రూపంలో తెలియజేయాలన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాస్‌ల సమక్షంలో స్టేక్ హెూల్డర్‌లతో పబ్లిక్ కన్సల్టేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోడ్ల వెడల్పు నిర్మాణాలకు సంబంధించి ఎలైన్‌మెంట్ పూర్తయిందని, బిడ్డింగ్ కూడా పూర్తయిందన్నారు. దీని ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోనున్న ప్రజలతో సంప్రదించి పరిహార వివరాలను సేకరించి అందించాలన్నారు.

అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాగర మాల ప్రాజెక్టు 3 నియోజకవర్గాలను కలుపుకుని వస్తుంది కాబట్టి దీని ద్వారా నష్టపోతున్న ప్రజలకు, పరిశ్రమలకు భూముల పరిహారం నిమిత్తం అందరికీ నష్టపరిహారం అందజేయాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణాలు గావించాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగరమాల ప్రాజెక్టు పనులు వివరించారు. ఈ ప్రాజెక్టులో ప్రైవేట్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, రైల్వే, గంగవరం పోర్టు, ఇతర ప్రభుత్వ భూమి, ఉడా ఎపిఎస్ఇజెడ్ గ్రామ పంచాయితీ భూములు, హెచ్‌పిసిఎల్ తదితర సంస్థలకు సంబంధించి సుమారు 239 హెక్టార్ల భూమి అవసరం ఉండవచ్చునని అన్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా సుమారు 17 గ్రామాలు ప్రబావానికి గురౌతాయన్నారు.

శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాస్ రోడ్ల విస్తరణలో ఎదురయేయ సమస్యల గురించి వివరించారు.

అనకాపల్లి - ఆనందపురం 6 లైన్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను, భూసేకరణకు సంబంధించి సమస్యలుంటే పూర్తి నివేదిక అందించాల్సిందిగా జాతీయ రహదారుల శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజును జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, ఎన్‌హెచ్-16 పి.డి. శ్రీనివాసరావు, డిఎఫ్ఒ ఎల్ఎస్ ఛాంగ్ తెరాన్, ట్రాఫిక్ ఏసిపి కింజరాపు ప్రభాకరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లి వె ంకన్న సన్నిధిలో జూనియర్ ఎన్‌టిఆర్ తల్లి శాలిని



రావులపాలెం: మండలంలో జగత్ ప్రసిద్ధిగాంచిన శ్రీ దేవి భూ దేవి సమేత చందన స్వరూపుడు వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారిని నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ తల్లి శాలిని శుక్రవారం దర్శించుకున్నారు. విరికి ఆలయ చైర్మెన్ కరుటూరి నరసింహారావు, ఈఒ ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలుగావించారు. అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని వారికి బహుకరించారు.

## అంకంపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

రావులపాలెం: మండలంలో అంకంపాలెం క్లస్టర్ నందు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ కరుటూరి నరసింహారావు అధ్యక్షతన నిర్వహిం చడం జరిగినది. రైతులు తమ భూమిని సారవంతం చేసే విధంగా కృషి చేయాలన్నారు, రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం వలన భూమి సారం కోల్పోవడంమే కాక ఆహార పధార్ధలలో అవశేషాలతో అనారోగ్యం కలుగు తున్నందున ప్రకృతి వ్యవసాయం వైపు మారలని తెలియజేసారు.

వివిధ రకాల కషాయాలు తయారి వాటి ఉపయోగం వివరించారు. అనం తరం ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలిచిన కుదప కృష్ణ మూర్తిని దుశ్శాలువాతో సన్మానించారు. రైతులు తమ అనుభవాలను తెలియజేస్తూ పకృతి వ్యవసాయంపై పండించే పంటలను తగిన మార్కెటింగ్ సదుపాయం కలిగిస్తే ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవ సాయం వైపు మొగ్గుచూపుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ సంచాల కులు కే. బాబురావు, కే. వర ప్రసాద్, గ్రామ రైతులు వ్యవసాయ శాఖ ఎఒ, ఎఇఒ, ఎమ్ఇఒ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం పై పాఠశాల విద్యార్ధులతో ర్యాలి నిర్వాహించారు.

## నేవల్‌డాక్‌యార్డురోడ్డు ప్రమాదంలో కళాసీ మృతి



గాజువాక: నేవల్‌డాక్‌యార్డు రోడ్డు ప్రమాదంలో కళాసీ మృతిచెందాడు. శుక్రవారం తెల్లవారుజామున 4గం.కు మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధి పోర్టు ఏరియా నేవల్ డాక్‌యార్డు సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...........జీవీయంసీ 47వ వార్డు కొత్తనక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన రుత్తల నరసింహామూర్తి(38) నేవల్ డాక్‌యార్డు సమీపంలో ఉన్న బొత్రా షిప్పింగ్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు. రోజూవారిగానే గురువారం రాత్రి విధులకు వెళ్ళాడు. అయితే మరుసటి రోజు తెల్లవారుజామున విధులు నిర్వహిస్తున్న నరసింహామూర్తిని బోత్రా పెట్రోలియం సంస్థనుంచి ఎల్‌యంజి వైపు అతి వేగంగా వెళు తున్న లారీ (నెం.ఎపి31 టి.హెచ్ 4783) ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలవడంతో నరసింహామూర్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయాన్ని తోటి కళాసీలు మృతిని భార్య నాగమణికి తెలిపారు. నాగమణి ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం ఎస్సై నమరంరాంబాబు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో
## ప్రతిభ కనబర్చిన ఈతకోట విద్యార్థులు

రావులపాలెం : ఈతకోట గ్రామానికి చెందిన జడ్‌పిపిహెచ్ స్కూల్‌లో చదువుతున్న విద్యా ర్థులు రాష్ట్ర కరాటే పోటిలలో ప్రతిభ సాధిం చారు. ఆంధ్రప్రదేశ్ ఉష అసోసియెషన్ గుంటు రులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియ ర్స్, జూనియర్స్ పోటిలలో రావులపాలెం మండ లం ఈతకోట జడ్‌పిపిహెచ్ స్కూల్ విద్యార్థులు మన జిల్లా తరుపున మంచి ప్రతిభను కనబర్చారు. 45 కెజిల జూనియర్స్ బాలికల విభాగంలో జనిపిరెడ్డి రమ్య శ్రీ 9వ తరగతి బంగారు పతకం, 32 కేజిల విభాగంలో మనే మనస్వి 8వ తరగతి వెండి పతకం, సబ్ జూనియర్స్ 32 కేజిల విభాగంలో కొండేపర్తి రామలక్ష్మీ 8వ తరగతి బ్రోజ్ మెడల్ సాధించారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి, సాయిబాబా వార్షికోత్సవాలు

రావులపాలెం: స్థానిక మునలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, షిర్డి సాయిబాబా వార్ల ఆలయ 11వ వార్షికోత్సవవేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంబమయ్యాయి. వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి బ్రహ్మత్వంలో స్వామివార్లకు వివిధ పుష్పాలతో అష్టోత్తరనామార్చన, ప్రత్యేకపూజలు శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం సత్తి దేవానందరెడ్డి శ్రీ సాయి సత్‌చరిత్ర పారాయణ ప్రవచనాలు భక్తులకు వినిపించారు.

## డా॥ యం ముకేష్ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకాలు

రావులపాలెం: మండలంలోని వేలిచేరు గ్రామ పశువైద్యులు డా, యం ముకేష్ ఆధ్వర్యంలో ఆవులకు గేదేలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈనెల 16 నుండి మార్చి 13 వరకు ఈ టీకాల కార్యక్రమం జరుగుతుంది కావున పాడి రైతులు తప్పని సరిగా పశువులకు టీకాలను వేయించాల్సిందిగాకోరారు. విరితో పశుమిత్ర సిబ్బంది యం. ఆంజనేయులు,ఆర్. వీరభద్రం పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా హెరిటేజ్ డైరీ

అచ్యుతాపురం: హెరిటేజ్ డైరీకి పాలు పోసే పాడి రైతులకు డైరీ అండగా ఉంటుందని హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. శుక్రవారం ఎర్రవరం గ్రామంలో హెరిటేజ్ డైరీకి పాలు పోస్తున్న పి.రాంబాబు అనే రైతు గేదే మరణించింది. దీనికి గాను హెరిటేజ్ మేనేజర్ శేషు రాంబాబుకు 30 వేల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ హెరిటేజ్‌లో పశు వుల దానా, ఇన్సురెన్స్, సబ్సిడీ ఇవ్వడమే కాకుండా పాడి రైతులకు అన్ని వేళలా డైరీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




బాల్య వివాహాలు వద్దు.. ఉన్నత చదువులే ముద్దు అంటూ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన రాహిత్యం, అభద్రతా భావంతోనే బాల్య వివాహాలు నిర్వహించడం జరుగుతోందని, దీనిని నివారించి పిల్లలను ఉన్నత చదువులు చదివించిన నాడు సమాజం ఉన్నత విలువలతో తీర్చిద్దబడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గొండు సీతారాం, సత్యకుమారి, శకుంతల, సత్యకుమార్, టి. హరి, జి.వి. కుమార్, బి. సురేష్ కుమార్, నాయుడు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెంచురి పేరుతో పరుపులు తయారీదారులపై కేసు నమోదు

రావులపాలెం : సెంచరీ పరుపులు తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. రావులపాలెంకు చెందిన షేక్ రహమతుల్లా షరీఫ్, షేక్ మీరా వల్లి, షేక్ సత్తార్ సాహెబ్ లు సెంచురి మేట్రిసిస్ ట్రేడ్ మార్క్‌ను ఉపయోగించుకొని పరుపులు తయారు చేసి ఎగుమతి చేస్తూ అమ్ముతున్నట్లు గుర్తించిన కంపెనీ వారు శు క్రవారం సెంచరీ మేట్రిసిస్‌కు చెందిన ఏరియా సేల్స్ మేనేజరు యు.ఎల్. శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై

తన సిబ్బందితో దాడి చేసి పట్టుకొని వారిపై కాపీ రైట్ యాక్ట్, ట్రేడ్‌మార్క్ యాక్ట్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎక్కడైనా మనుగడ సాగాలంటే ఇంగ్లీష్ అవసరం

## తల్లిదండ్రులు శ్రద్ధ కనబరిస్తే తెలుగు మరుగునపడదు

## ఫిల్మ్ హిస్టోరియన్ వీఏకె రంగారావు



అనకాపల్లి : కనుమరుగైన సంస్కృతి, సాంప్రదాయాల పునరుద్ధరణకు కృషి జరగాలని బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రసిద్ధ రచయిత, ఫిల్మ్ హిస్టోరియన్, సినీ పరిశ్రమ తొలి పీఆర్‌వో, విమర్శకులు వి.ఏ.కె.రంగారావుపేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో శనివారం జరిగిన 'సినీ, కళా, నాట్య, సంగీత, శిల్ప, సాహిత్యం' అంశాలపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విజ్ఞాన శాస్త్రాలను తెలుగులో నేర్పితే కుదరదన్నారు. మన దేశంలో భారతీయ సంస్కృతికి ప్రాధాన్యత తగ్గుతుండగా మరొప్రక్క విదేశీయులు మన సంస్కృతిని అలవరచుకోవడం పట్ల భారతీయులంతా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కులవృత్తులు పాటిస్తున్నంత కాలం సాంప్రదాయాలకు ఎటువంటి ఇబ్బందులు కల్గలేదన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా మనుగడ సాగించాలంటే ఇంగ్లీష్‌లో నైపుణ్యత ఉండాలన్నారు. తల్లిదండ్రులు తగిన శ్రద్ధ కనబరిస్తే ఇంగ్లీష్ స్కూళ్లలో విద్యనభ్యసించిన వారు కూడా తెలుగును మరిచిపోరన్నారు. ప్రతి ఒక్కరూ చేస్తున్న పనుల్లో తప్పొప్పులు గుర్తించి స్వాగతించినపుడే పరిపూర్ణత, విజయం సాధించవచ్చన్నారు. హైందవ పురాణంలో బుద్ధుడు నగ్నంగా ఉంటారని, అదే చారిత్రాత్మక పురాణంలో నగ్నంగా లేరంటూ పౌరాణిక, చారిత్రాత్మక బుద్ధుని ప్రాధాన్యతల గురించి వివరించారు. కాగా 1904 నుంచి 1973 వరకు తన వద్ద ఉన్న భారతీయ సినీ పరిశ్రమకు చెందిన 78 ఆర్‌పీఎం 52,000 గ్రామ ఫోన్ రికార్డులలోలక్షా 50 వేలకు పైగా పాటలున్నాయన్నారు. 1973 తర్వాత నగుమోము రికార్డులు కూడా ఉన్నాయన్నారు. గొప్పవాళ్ల ఇళ్లను జ్ఞాపకార్థం పునర్నిర్మిస్తాం ... చరిత్రలు, గుర్తించుకోదగిన పుస్తకాలను పునర్ముద్రిస్తాం ... గొప్పోళ్ల విగ్రహాలు ప్రతిష్ట చేస్తాం ... అదే విధంగా భారతీయ సంస్కృతి, కళలు, సంగీతం, సాహిత్యాలకు దిక్సూచిగా నిలిచిన గ్రామ ఫోన్ రికార్డుల సంపదను భద్రపరిచే వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామ ఫోన్ రికార్డులపై పరిచయమున్న వ్యక్తులు దేశంలో అరుదన్నారు. ఈ సందర్భంగా సినీ, కళా, నాట్య, సంగీత, శిల్ప, సాహిత్య, సినీ పరిశ్రమలో చోటుచేసుకున్న మార్పులు, ఆధునిక పోకడల గురించి సోదాహరణంగా వివరించారు.

శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రంథాలయ గౌరవ అధ్యక్షుడు మళ్ల సాంబశిరావువిమర్శకులు, కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సినీ, కళా, నాట్య, సంగీత, కచేరీలు, శిల్ప, సాహితీ ప్రతినిధులు ఎం.వి.చలం, జి.రంగబాబు, గట్టి బ్రహ్మాజీ, తాటికొండ బాబ్జీ, తమ్మన సుబ్బారావు, గ్రంథాలయ సభ్యులు పాల్గొన్నారు.

## కోరమండల్‌లో ఘనంగా 48వ జాతీయ భద్రతా దినోత్సవం



సింథియా: పారిశ్రామిక ప్రాంతం కోరమండల్ రిక్రియోషన్ సెంటర్‌లో 48జాతీయ భద్రత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వతహించారు. భధ్రతా దినోత్సవాన్ని పురష్కరించుకొని పారిశ్రామిక ప్రాంతంలోని 12 పాఠశాలలకు చెందిన సుమారు 500 విద్యార్థు లకు రహదారి భధ్రత, డ్రాయింగ్, వ్యాసరచన, ఎలక్ట్రిసిటీ తదితర అంశాలలో పోటీలను నిర్వహించారు.

అనంతరం విజేతలకు బహు మతులను పంపిణీ చేసారు. ఫెక్టరీస్ డిపార్టు మెంటు, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ విశాఖపట్నం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫెక్టరీస్ కె.బి.ఎస్ ప్రసాద్, ఎ.వి.పి ఆపరేషన్స్ ఎస్.రవికిరణ్, సీనియర్ జి.యం.హెచ్ ఆర్ రంగకుమార్, ఎ.జి.ఎం. సేఫ్టీ కె.రాజశేఖర్, ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ తమ్మి నాయుడు, ఎ.జి.యం.కార్పొరేటర్ సెఫ్టీ సుబ్ర మణ్యంలు పాల్గొని భధ్రత ఆవశ్యకతను తెలి పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముఖలింగేశ్వర విలాసము

## • త్ర్యంబకం యజామహే • సుగంధిం పుష్టివర్ధనం • ఉర్వారక మివ బంధనాత్ • మృత్యోర్ముక్షీయమామృతాత్..



భారత దేశము పుణ్యభూమి. సర్వవ్యాపకుడైన సర్వేశ్వరుడు, దేవుడు ఇక్కడనే అవతరించాడు. అందుకనే ఇది దేవభూమి అయినది. కర్మభూమి కూడా. ఎందుకంటే ఇక్కడ సృజియింపబడిన మానవ ఇత్యాది జీవులంతా దేవదేవుని పూజించి, తరించి మోక్షమార్గమును పొందినారు. అంతేకాక ఇది సకల దేవతలు నడయాడిన భూమి. అందునా సూర్యచంద్రులు, అష్టదిక్పాలకులు, నవగ్రహాలు యొక్క కరుణా కటాక్షములతో ఈ పుడమిపై పుట్టిన ప్రతీ జీవి దైవము యొక్క అనుగ్రహము వలన పుట్టి చివరికి దేవదేవుని సన్నిధికి చేరుతుందనే భావనతో ప్రజలంతా దేవుని పూజిస్తుంటారు. అందుకనే ఈ భారత భూమిలో ప్రతి చెట్టు, పుట్ట, రాయి, రప్ప, కొండ, కోన, సమస్త జీవులు అన్నింటా మానవుడు ఆ దేవదేవుని చూడగలుగుతున్నాడనడంలో అతిశయోక్తి లేదు. ఈ దేశంలో లెక్కకు మించి ఆలయాలు కోకొల్లలుగా వెలిసినవే. అందు స్వయంభూ ఆలయాలు కొన్నయితే.. మరికొన్ని దేవతా నిర్మాణాలు.. మరికొన్ని మానవ నిర్మితాలు.. ఇలా చెప్పుకుంటూ ఉంటే విశిష్టమైన ఆలయాలలో ప్రఖ్యాతమైన ఆలయం ఒకటుంది.

ఆ ప్రదేశం ఎంత సుందరమయినదంటే ఆకాశన్నంటే శిఖర శోభితాలు, మంచుదుప్పటి కప్పుకునే పచ్చటి పైరులు, మంచు కరిగి గలగలా పారుతున్న నదీనదాలు, గిరులు, తరులు, సాలవృక్షాలు, గోమాతల అంబారావాలు, పల్లెసుద్దల జానపదులు, వంశధార నదీ తీర సోయగాలు, ఇసుకతిన్నెలు, ఉదయభానుని లేలేత కిరణాలు తాకి అప్పుడే నిదురలేచి పరవశిస్తున్న ప్రకృతిమాత... ఒక్కటేమిటి ప్రకతి సౌందర్యమంతా కలగలిసి రాశిగా పోస్తే ఎలా వుంటుందో అలా ఉంది ఆ గ్రామం. ఆ గ్రామమే భారత దేశంలోగల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలో వంశధార నదీ తీరాన వెలసిన శ్రీముఖలింగ క్షేత్రం. ఇక్కడ ప్రధాన దైవం శివుడు. ముఖలింగేశ్వరాస్వామి, భీమేశ్వరాస్వామి, సోమేశ్వరస్వామిగా అర్చింపబడే మూడు శివాలయాలు ఉన్నాయి. ఇంకేముంది శివరాత్రికి ఇక్కడ విశిష్టమైన అభిషేకాలు, ఆరాధనలు, దీప, కర్పూర హారతులు, ఘనంగా శైవరాధన జరుగుతుంది.

చిత్రం ఏమిటంటే ఇక్కడ దొరికిన ఏశాసనంలోనూ ఈ పూరిపేరు ముఖలింగం అని పేర్కొనలేదు. నగరం, కళింగనగరం, కళింగదేశ నగరం, కళింగవాని నగరం, నగరపువాడ, త్రికళింగనగరం మొదలైన పేర్లతో ఉంది. ఈ ఆలయం క్రీ.శ. 573 - 1058 మధ్య చాణుక్య శిల్పకళతో విరాజిల్లుతుంది. గంగవంశపు రాజులలో 2వ కామార్ణవుడు 8వ శతాబ్దములో మధుకేశ్వర ఆలయము (నేటి శ్రీ ముఖలింగ క్షేత్రము) నిర్మాణము గావించినట్లు శాసనములలో కలదు. ఇక్కడి దేవాలయ శిల్ప నిర్మాణ చాతుర్యమేమిటంటే ఈ దేవాలయంలోని శివలింగానికున్న ముఖం ఏ దిశ నుంచి చూసినా మనవైపే చూస్తున్నట్టు ఉంటుంది. దేవాలయ గోపురం చాలా ఎత్తుగా ఉంటుంది. కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలో శిబిరం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం చేసుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. ఆలయంలో గల మధూక వృక్షంలో సాక్షాత్కరించిన మహాశివుడే మధుకేశ్వరుడుగా వెలసాడు. ఈ లింగం రాతితో చెక్కింది కాదు. ఇప్ప చెట్టు మొదలను నరికి వేయగా ఏర్పడినది. ఈ ఆలయంలో గర్భాలయం కాక ఎనిమిది వైపుల ఎనిమిది లింగాలున్నాయి. ఇక్కడి అమ్మవారు వరాహిదేవి, సప్త మాతృకలలో ఆమె ఒకరు . మిగిలివారు బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, ఇంద్రాణి. వీరు పార్వతీదేవి అవతారాలు. ఇక్కడి శిల్పాలలో వరాహావతారం, వామనావతారం, సూర్య విగ్రహం వుండటం విశేషం.అంతే కాక ఇక్కడ కుమారస్వామి, దక్షిణామూర్తి నాలుగు ముఖాలతో బ్రహ్మ, గణపతి విగ్రహాలున్నాయి. మహా శివరాత్రికి ఇక్కడ గొప్ప ఉత్సవం జరుగుతుంది. మహాశివరాత్రి మూడురోజుల జాతర మహాశివరాత్రి మొదలుకుని నాలుగో రోజు చక్రతీర్థ స్నానముతో ముగుస్తుంది. మహాశివరాత్రి పర్వదినముతోపాటు ప్రతి ఏటా కార్తీక మాసం నాలుగు సోమవారాలు విశేష పూజలుంటాయి. ఇంతటి వైశిష్టం గల ఆలయానికి పర్లాకిమిడి మహా రాజులు పోషించి ఆలయానికి అర్చకులను నియమించి ధూప, దీప, భోగ, రాగాదులను ఏర్పాటు చేయించిరి. వారే శాశ్వత ధర్మకర్తలు. **ఇక్కడి క్షేత్రపాలకుడు పద్మనాభ స్వామి. దగ్గరలోగల పద్మగిరిపై ఈ ఆలయం కలదు. శ్రీముఖలింగ క్షేత్రానికి చుట్టుపక్కల వంశధార నదీ తీరాన వెలసిన అష్ట తీర్థములు గలవు. అవి 1) బిందు తీర్థం, 2) గయా తీర్థం, 3) హంస తీర్థం, 4) పిశాచ విమోచన తీర్థం, 5) పక్షి విమోచన తీర్థం, 6) జంబు తీర్థం, 7) సూర్య తీర్థం, 8) సోమ తీర్థం. ఈ తీర్థాలలో స్నానమాచరించి శ్రీ ముఖలింగేశ్వరుని దర్శించుకుంటే సకల పాపములు తొలగి జన్మాంతరమున శివసాయుజ్యమును పొందగలరని స్కంద మహా పురాణములో పేర్కొనబడిదని గ్రంథ వైశిష్ట్యము.**

### శ్రీ ముఖలింగేశ్వర విలాసము



బొంగు ధనుంజయుడు (ఆర్ఎంపి డాక్టర్)

మహత్తరమైన శైవ క్షేత్రము శ్రీ ముఖలింగ క్షేత్రము. అష్ట తీర్థములతో, త్రి శైవ ఆలయాలతో, ప్రముఖ శిల్ప నిర్మాణ చాతుర్యంతో నిర్మించబడి, స్కాంద పురాణంలో గుప్తంగా ఉన్న ఈ ఆలయ చరిత్ర, వైశిష్ట్యము గురించి విపులంగా అందరికీ తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో స్థానిక వైద్యులు **బొంగు ధనుంజయుడు (ఆర్ఎంపి డాక్టర్)** విషయ సేకరణ చేసి స్వామి వారి మహిమలతో కూడా 'శ్రీ ముఖ లింగేశ్వర విలాసము' అనే శీర్షికతో ఈ చరిత్రను పుస్తక రూపంలో ముద్రించి సకల భక్తజనకోటికి అందించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. కావున భక్తులందరూ విశేషమైన ఈ పుస్తకమును చదివి, అందు లోని పౌరాణిక, చారిత్రక ప్రాశస్త్యములను గ్రహించి స్వామి వారిని దర్శించి జన్మచరితార్థము చేసుకొనగలరని ఆశిస్తూ.. సర్వేషాం సన్మంగళాని భవంతు..

# లాభాల నుంచి నష్టాల్లోకి జారుకుని..

ముంబయి: వారాంతంలో దేశీయ మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ప్రభావంలో ఉత్సాహంగా ట్రేడింగ్‌ను మొదలుపెట్టిన సూచీలు.. ఆ తర్వాత తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లు కుదేలయ్యాయి. అటు ఆటోమొబైల్, ఆర్థిక రంగాల కంపెనీల షేర్లు నష్టాల్లో ఉండటంతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. ఫలితంగా భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ 10,500 మార్క్ కిందకు పడిపోగా.. సెన్సెక్స్ 34వేల వద్ద వూగిసలాడింది.

శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో 287 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ 34,011 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 93 పాయింట్లు నష్టపోయి 10,452 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.13గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో అంబుజా సిమెంట్, కొటక్ మహింద్రా బ్యాంక్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్ షేర్లు స్వల్పంగా లాభపడగా.. ఎస్‌బీఐ, యస్ బ్యాంక్, ఐషర్ మోటార్స్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టెక్ మహింద్రా షేర్లు నష్టపోయాయి.

# మాపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దు

**పోరాటంలో శాయశక్తులా కృషిచేస్తా**

**లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ**



హైదరాబాద్: జనసేన అధినేత పవన్ ఏర్పాటు చేసిన జేఎఫ్‌సీ సమావేశానికి హాజరయ్యేందుకు హోటల్‌కు చేరుకున్న లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మీడియాతో చిట్‌చాట్లో మాట్లాడుతూ తమపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దని అన్నారు.

మమ్మల్ని ఆకాశానికి ఎత్తి పడేయొద్దని, ఏపీకి వచ్చే నిధుల విషయంలో జరుగుతున్న అన్యాయంపై పోరాటంలో తమ వంతు ప్రయత్నం చేస్తామని జేపీ స్పష్టం చేశారు.

నగరంలోని దస్పల్లా హోటల్లో పవన్ అధ్యక్షత జేఎఫ్‌సీ తొలి సమావేశం నిర్వహించారు. కేంద్రం నిధులు, విభజన హామీలపై జేఎఫ్‌సీలోని నేతలు, మేధావులు, న్యాయనిపుణులతో చర్చించనున్నారు.

# సమకాలీన అంశాలపై అవగాహన ద్వారా సివిల్స్‌లో విజయం

**గీతం లో రక్షణ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరక్టర్**



విశాఖపట్నం : సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న బలమైన సంకల్పం సమకాలీన అంశాలపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మకంగా ఆలోచించే తత్వం ఉన్న వారికి సివిల్స్‌లో విజయం సాధ్యపడుతుందని భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరక్టర్, ఐఎఎస్ అధికారిణి ఎమ్.బాలలత పేర్కొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సివిల్స్ అవగాహన కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. సివిల్స్‌లో సమాచార సేకరణ ఎంత అవసరమో వివిధ కోణాల నుంచి సమకాలీన రాజకీయ, భౌగోళిక, సామాజిక అంశాలను అర్థం చేసుకుని నోట్సు తయారు చేసుకోవడం అంతే ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విశ్లేషణకు తోడు చక్కటి రచనా సామర్థ్యం విజయానికి దోహదపడుతుందని తెలిపారు. సివిల్ సర్వీసులలోకి ఎంపికయ్యే వారు ప్రిలిమినరీ నుంచి ఇంటర్వ్యూల వరకు అనుసరించాల్సిన వ్యూహాన్ని పరీక్షా విధానాలను ఆమె తెలియజేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సివిల్ సర్వీసులలోకి ప్రవేశించాలనుకునే వారికి ధృడసంకల్పం అవసరమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా బిఎ సోషల్ సైన్స్ విద్యార్థులకు సివిల్ సర్వీసులపై అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు.

గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోజిట్టాజోసఫ్ మాట్లాడుతూ బి.ఎ. సోషల్ సైన్స్, ఎమ్.ఎ. సైకాలజీ, ఎమ్ఎ ఇంగ్లీషు కోర్సుల ద్వారా సివిల్ సర్వీసులలో ప్రవేశానికి శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు.

# బీచ్ కోత నివారణకు కృషి

**పోర్ట్ చైర్మన్ కృష్ణబాబు**



విశాఖ సిటీ : విశాఖ బీచ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీచ్ కోతను నివారించేందుకు సుమారు 18 కోట్ల రూపాయలతో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు తెలిపారు. రాజీవ్ స్మృతిభవన్ వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రపంచంలోని అతి పెద్ద సాగరతీరంగా పేరుగాంచి, మూడవ స్థానాన్ని సంపాదించిన విశాఖ సాగరతీరం కోతకు గురవుతున్న సంగతి విదితమే. దీనిని నివారించేందుకు అభివృద్ధి పనులలో భాగంగా సాంకేతికంగా పరిరక్షించే ప్రయత్నాలు చేస్తున్నామని పోర్టు చైర్మన్ అన్నారు. సాగర తీరంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్నా అందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి తప్పని సరి అనుమతులు పొందాలన్నారు. పోర్టుకు సమీపాన శాండ్ ట్రాప్ ఏర్పాటు చేయాలని నిపుణులు సూచించడంతో బీచ్ పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందని, ఇసుక నిల్వలు భారీగా తగ్గిపోవడంతో బీచ్ కోతకు గురైందని దీంతో సుందరీకరణ పనులు చేపట్టడం జరగడం లేదని అన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి నిపుణుల సూచనలు, సలహాలు ఆహ్వానిస్తున్నామని, దీనిపై జాతీయ సముద్ర అధ్యయన సంస్థ కొన్ని సలహాలిచ్చింది. జియో ట్యూబ్స్ వేయాలని, కోత నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పనులు ప్రతీ ఏడా నిర్వహిస్తోందని, ఈసారి డిసెంబర్‌లోగా వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు పోర్టు ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు పేర్కొన్నారు.

# ప్రత్యేక హెూదాతోనే అభివృద్ధి సాధ్యం



**వైకాపా నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయప్రసాద్**

విశాఖసిటీ : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కేవలం వైకాపాతో సాధ్యమౌతుందని ఆ పార్టీ నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సీతమ్మధారలోగల ఎంపీ విజయసాయి రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రానికి రాబోయే ప్రత్యేక హెూదా కోసం పోరాడాలని, లేదంటే ఏపీ తీవ్ర నష్టానికి గురౌతుందని, మనకు రావలసిన ప్రత్యేక నిధులు, అభివృద్ధిని కోల్పోతామని వివరించారు. ప్రత్యేక హెూదా ఇవ్వని కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామంటే అప్పుడు తెలుగుదేశం పార్టీ ఒప్పుకోవడమే చాలా పెద్ద పొరపాటు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాల వలన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. విభజన సమయంలో మాట్లాడని తెలుగుదేశం పార్టీ ఇప్పుడు బడ్జెట్‌లో అన్యాయం జరిగితే కేంద్రం తీరుపై విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ పార్టీ మొదటి నుంచి పోరాడుతుంటే వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారని దుమ్మెత్తి పోశారు. చేతులు కాలిన తరువాత ఆకులుపట్టుకుని ప్రయోజనమేముందన్నారు. రాష్ట్రంలోని ఎంపీలంతా మూకుమ్మడిగా రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వం మెడలువంచినట్లయితే ప్రత్యేక హెూదా ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. రాష్ట్ర అధినాయకుని ఆదేశాల మేరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రణాళికను వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో తిప్పల గురుమూర్తి రెడ్డి, కోలా గురువులు, సత్తి రామకృష్ణా రెడ్డి, ఉషాకిరణ్, సనపల చంద్రమౌళి, కొయ్య ప్రసాదరెడ్డి, పక్కి దివాకర్, జాన్ వెస్లీ, బర్కత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిందే చెబుతున్నారు

**హరిబాబుపై మంత్రి గంటా ఫైర్**



అమరావతి: బీజేపీ నేత హరిబాబు చెప్పిందే మళ్లీ చెప్పారని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. తిరుపతిలో వెంకన్న పాదాల సాక్షిగా ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారని ఈ సందర్భంగా గంటా గుర్తుచేశారు. హరిబాబు చెప్పిన ఐదు జాతీయ సంస్థలకు సంబంధించిన క్లాసులు... వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ క్లాసులు కాంచీపురంలో నిర్వహిస్తున్నామని, ఏడు జాతీయ విద్యా సంస్థలకు రూ.9,700 కోట్ల డీపీఆర్ ఇచ్చారని తెలిపారు. జాతీయ సంస్థల మౌలిక వసతులకు రూ.607కోట్లు ఖర్చు చేశామని, కేంద్రం ఇచ్చిన నిధులు, వ్యయంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామని ఆయన చెప్పారు. 2014 నుంచి వచ్చిన నిధులపై 4 శ్వేత పత్రాలు విడుదల చేస్తామని, ఈ శ్వేత పత్రాలతోనైనా అందరి అనుమానాలు తీరిపోతాయని గంటా పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత జగన్ పిలుపును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మంత్రి ఎద్దేవాచేశారు. జగన్ లాలూచీ రాజకీయాలు పక్కన పెట్టాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మేం పోరాడుతుంటే... వైసీపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మంత్రి గంటా శ్రీనివాసరావు దుయ్యబట్టారు.




VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com